PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ మంగళవారం 28-11-1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 232, 6 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ప్రెస్ జడ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

3039138

ఆంధ్రపత్రిక చందా వివరాలు
విజయవాడ పబ్లిషర్ మాత్రం (ఆదివారపుసంచికతోపాటు)

	పోస్టుద్వారా రూ.పై.	పోస్టుద్వారా రూ.పై.
సంవత్సరం చందా	64·50	73·00
అర్ధ సంవత్సరం	32·25	36·50
3 నెలల చందా	16·50	18·25
నెల చందా	5·50	6·25

మరో 8 ఏళ్లు ముల్కీ అమలు: కేంద్రం నిర్ణయం

రాజధానిలో 77 వరకు తెలంగాణాలో 80 వరకు గడువు విధింపు

పంచసూత్ర పథకం : పార్లమెంటులో ప్రధాని ప్రకటన

మరికొన్ని ఉద్యోగాలకు కూడా ముల్కీవర్తింపు

జంటనగరాలలో సమిష్టి పోలీసు దళం

విద్యాసౌకర్యాలు ఇప్పుడున్నట్లే కొనసాగింపు

న్యూఢిల్లీ, నవంబరు 27 :

ముల్కీ నిబంధనలు రాజధానిలో 1977 ఆఖరు వరకు, మిగిలిన తెలంగాణా జిల్లాలలో 1980 ఆఖరు వరకు అమలులో ఉంటాయని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు లోక్ సభలో ప్రకటించారు. తెలంగాణాలో నాన్ గెజిటెడ్ ఉద్యోగాలతోపాటు తహసీల్దారు, సివిల్ అసిస్టెంట్ సర్జన్, జూనియర్ ఇంజనీర్ పదవులకు కూడా ముల్కీ వర్తిస్తుంది.

రాజధానిలో ఆంధ్రులకు, తెలంగాణావారికి విద్యా సౌకర్యాలు ప్రస్తుతం ఉన్నట్లే కొనసాగుతాయి. జంటనగరాలలో సమిష్టి పోలీసుబలగం ఉంటుంది.

పంచసూత్ర పథకం

ముల్కీ సమస్యపై శ్రీమతి గాంధి పంచసూత్ర పథకాన్ని ప్రకటించారు.

ముల్కీ నిబంధనలలో నిర్ణయించిన నివాసార్హత తెలంగాణా ప్రాంతంలో నాన్ గెజిటెడ్ పదవులకు, తహసీల్దార్, సివిల్ అసిస్టెంట్ సర్జన్, జూనియర్ ఇంజనీర్ పదవులకు మాత్రమే వర్తిస్తాయి.

రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన సచివాలయం, శాఖాధినేతల కార్యాలయాలు, ఉమ్మడి సంస్థలు వంటి సమిష్టి కార్యాలయాలలో నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు రిక్రూట్‌మెంట్ జరిగే ప్రతి మూడింటిలోను రెండవ ఉద్యోగానికి ఇలా నిబంధనలు వర్తిస్తాయి.

(2) ఈ రక్షణలు తెలంగాణా ప్రాంతంలో 1980 డిశంబర్ ఆఖరు వరకు అమలులో ఉంటాయి.

అయితే హైదరాబాదు, సికింద్రాబాద్ లలో యీ రక్షణలు 1977 డిశంబర్ ఆఖరు వరకు మాత్రమే కొనసాగుతాయి.

(3) ఉభయ ప్రాంతాలలోను పని చేస్తున్న ప్రభుత్వోద్యోగులకు తగిన ప్రమోషన్ అవకాశాలను కల్గగజేయడానికొరకు, లేదా రెండవ గెజిటెడ్ స్థాయివరకు వివిధ సర్వీస్ కాడర్లను ప్రాంతీయీకరణ చేస్తారు. అయితే ఆలిండియా సర్వీసులకు నేరుగా భర్తీ చేసే సర్వీసులకు ఇది వర్తించదు.

(4) హైదరాబాద్, సికింద్రాబాదు నగరాలలో సాంకేతిక, వృత్తి రంగాలు సహా తెలంగాణా విద్యార్థులకు ప్రస్తుతం గల విద్యా సౌకర్యాలు బాగా దెబ్బతినవు. ఈ నగరాలలో తగిన రీతిని ఈ సౌకర్యాలను విస్తృతం చేస్తారు. ఈ అదనపు సౌకర్యాలకు నివాసం ప్రాతిపదికగా గల ఎలాంటి నిర్బంధాలూ వర్తించవు.

(5) హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలో సమిష్టి పోలీసు బలగం వుంటుంది. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి వివరాలను రూపొందిస్తారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేయడానికి త్వరలోనే ఒక శాసనాన్ని సభలో ప్రవేశ పెట్టనున్నట్లు ప్రధాని తెలిపారు.

ఈ ఏర్పాట్లు సరిగా జరిగేటట్లు చూడడానికి కేంద్ర ప్రభుత్వం తగిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తుందని కూడా ఆమె చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల కోసు శాంతిని సంరక్షించడంలో తోడ్పడవలసినదిగా అందరికీ—ముఖ్యంగా పార్లమెంటు సభ్యులకు—ప్రధాని విజ్ఞప్తి చేశారు.

సవరించబడిన రూపంలో ముల్కీ నిబంధనలు, రక్షణలు జంటనగరాలలు మినహా తెలంగాణా అంతటా 1980 ఆఖరు వరకు కొనసాగ గలవని ప్రధాని చెప్పారు. జంటనగరాలలో మాత్రం ఈ నిబంధనలు 1977 ఆఖరు వరకు అమలులో ఉంటాయి.

జంటనగరాలలో తెలంగాణా వారికి ప్రస్తుతం ఉన్న విద్యా సౌకర్యాలు బాగా దెబ్బతినకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రయోజనం కలిగే రీతిలో ఈ సౌకర్యాలను విస్తృత పరుస్తారు.

ముల్కీ సమస్యకు సంబంధించిన అన్ని విషయాలపైన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను ప్రధానమంత్రి పార్లమెంటులో ప్రకటిస్తూ సమైక్య రాష్ట్ర అవసరాలను దృష్టిలో పెట్టుకుని, ఉభయ ప్రాంతాల ప్రజల న్యాయ సమ్మతమైన కోర్కెలను సంతృప్తి పరచడానికి ఈ నిర్ణయాలను తీసుకున్నట్లు చెప్పారు.

అవగాహన, సహకారం, సర్దుబాటుభావంతో ఈ నిర్ణయాలను ఆమోదించ వలసినదిగా ప్రజలను ఆమె విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోను శాంతిని రక్షించడంలో తోడ్పడవలసిందని పార్లమెంటు సభ్యులందరికీ శ్రీమతి గాంధి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర నాయకులు ఒక పరిష్కారానికి రావడంలో విఫల మవడంలో కేంద్రం ఒక నిర్ణయాన్ని గైకొనవలసి వచ్చింది. దీని ప్రకారం ముల్కీ నిబంధనలు తెలంగాణా ప్రాంతంలో నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, తహసీల్దార్, సివిల్ అసిస్టెంట్ సర్జన్‌లు, జూనియర్ ఇంజనీర్ల పదవులకు వర్తిస్తాయి.

సచివాలయం, శాఖాధినేతల కార్యాలయాల వంటి ఉమ్మడి కార్యాలయాల విషయంలో ముల్కీ నిబంధనలు నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు జరిగే ప్రతిమూడు నియామకాలలో ప్రతి రెండో ఖాళీని తెలంగాణా వారిలో భర్తీ చేస్తారు. మొదటి, లేదా రెండవ గెజిటెడ్ స్థాయివరకు వివిధ సర్వీసులను ప్రాంతీయీకరణ చేస్తారు. హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో విద్యా సౌకర్యాలను విస్తృతం చేస్తారు. హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో ఉమ్మడి పోలీసు దళం వుంటుంది.

ఈ నిర్ణయాలను అమలు చేయడానికి త్వరలోనే పార్లమెంటులో అవసరమయిన శాసనం తీసుకుని వస్తామని ప్రధానమంత్రి ప్రకటించారు. ఈ ఏర్పాట్లు సక్రమంగా అమలు జరుగటానికి వీలుగా తగు యంత్రాంగాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తుందని కూడా ఆమె తెలిపారు.

ప్రధాని ప్రకటన పూర్తి పాఠం

పార్లమెంటు ఉభయ సభలలోను ప్రధాన మంత్రి ఈ క్రింది విధంగా ప్రకటించారు:

"ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన

మిగతా 3 వ పేజీలో

27వ తేదీ ఉదయం 144 సెక్షన్ ధిక్కరిస్తూ విజయవాడలో విద్యార్థులు ముల్కీని రద్దు చేయాలి అని పూరేగుతుండగా పోలీసులు ఆపేస్తుపోలీ లారీలో తీసుకొని వెళ్ళుతున్నప్పటి చిత్రం

ప్రధాని ప్రకటన: రాష్ట్రమంత్రివర్గ ఆమోదం

ఆంధ్రకు కూడ ప్రాంతీయ సంఘం ఏర్పాటుకు సిఫార్సు : కేంద్రం ఆమోదించే సూచన

ఆంధ్రలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక కేటాయింపులు : నేడే పార్లమెంటులో ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 27 :

ముల్కీ సమస్యపై లోక్ సభలో ప్రధాన మంత్రి చేసిన ప్రకటనను ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఆమోదించిందని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేటిరాత్రి 8—40 గంటలకు ఆనంద నిలయంలో విలేఖరులకు తెలియజేశారు.

ఆంధ్ర ప్రాంతంలోని రాయలసీమ, కోస్తా జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి, ప్రణాళికా పథకాల్లో ఉన్న కేటాయింపుకు మించి ఉదారంగా కేటాయింపులు చేసే విధానాన్ని ప్రకటించాలని, తెలంగాణా ప్రాంతీయ సంఘవలె ఆ ప్రాంతానికి కూడా ఒక ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని, ప్రధానమంత్రిని మంత్రివర్గం కోరింది.

ప్రాంతీయ సంఘం ఏర్పాటుకు, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక కేటాయింపులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినట్టు ఇక్కడకు అందిన వర్తమానం వల్ల తెలుస్తోంది. రేపు పార్లమెంటులో ఈ సంబంధమైన ప్రకటన జరగగలదని కూడా ఆశిస్తున్నారు.

మంత్రివర్గ సమావేశం జరుగుతుండగా ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు కేంద్ర మంత్రి శ్రీ పంత్‌తో మూడుసార్లు టెలిఫోన్‌లో మాట్లాడారు.

ఆంధ్ర మంత్రుల సూచన

ఆంధ్రప్రాంతానికి కూడా తెలంగాణా ప్రాంతానికి వలె ఒక ప్రాంతీయ సంఘాన్ని ఏర్పాటు చేయాలని, కోస్తా, రాయలసీమలలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సహాయం ఏర్పాటుకు ఈ పోలీసు ఇచ్చే పక్షంలో ప్రధానమంత్రి పరిష్కారానికి తాము ఆమోదం తెలుపుతున్నామని ఆంధ్రమంత్రుల పక్షాన ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఇవ్వాళ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు మంత్రివర్గ సమావేశంలో తెలియజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వెంటనే కేంద్రమంత్రులు శ్రీకె. సి. పంత్, శ్రీ రాజానిమార్థాలకు ఈ విషయమై వివరణ ప్రధానమంత్రివద్ద తీసుకొని వెంటనే తెలుపవలసిందిగా కోరారు.

ప్రధానమంత్రి హోదాలో పాటు తమ ఆమోదాన్ని ప్రకటించవలసిందిగా ముఖ్యమంత్రికి ఆంధ్రమంత్రులు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రమంత్రులలో అధిక సంఖ్యాకులు ఈ రాత్రి 8 గంటలకు ఉపముఖ్యమంత్రి బసకు వచ్చేశారు. తెలంగాణా మంత్రులు ఇంకా ముఖ్యమంత్రి దగ్గరే వున్నారు.

మధ్యాహ్నం 3.30 గంటలకు జరుగుతుందనుకున్న ఆంధ్ర మంత్రుల సమావేశం ఎందువల్లనో జరుగలేదు. 4 గంటలకు ఆంధ్ర మంత్రులు ముఖ్యమంత్రిని కలుసుకున్నారు. ముఖ్యమంత్రితో వారు 5 గంటలవరకు మాట్లాడారు. వారు మాట్లాడుతుండగా శ్రీ కె. సి. పంత్ ముఖ్యమంత్రితో టెలిఫోన్‌లో మాట్లాడారు. తర్వాత ఆంధ్ర మంత్రులు విడిగా వచ్చి కొంతసేపు మాట్లాడుకున్నారు. మళ్లీ ముఖ్యమంత్రిదగ్గరకువెళ్లి వారు 6గంటలవరకు మాట్లాడారు. 6 గంటలకు తెలంగాణా మంత్రులు వచ్చారు. అప్పుడు ఆనందనిలయంలో ముఖ్యమంత్రి దగ్గర పూర్తి మంత్రివర్గ సమావేశం జరిగింది.

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కొనసాగింపు లచ్చన్న విజ్ఞప్తి :

పంచసూత్ర పథకం ఆమోద యోగ్యం కాదని స్పష్టీకరణ

విజయవాడ, నవంబరు 27 : ఆంధ్ర ప్రజారిషత్ అధ్యక్షులు శ్రీ గౌతు లచ్చన్న ఈ విధంగా ప్రకటిస్తున్నారు:—

ఆంధ్ర ప్రాంతాన్ని సంక్షోభపరుస్తున్న ఇప్పటికే 20కి పైగా నిండు ప్రాణాలను బలిగొన్న ముల్కీ సమస్యపై పార్లమెంటులో ప్రకటన చేసిన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తీర్పు ఇంత కాలంగా మేము చెప్పినట్లుగానే ఆంధ్రులను శాశ్వత దాసులుగా చేస్తున్నదని రుజువైనది. ఈ అయిదు సూత్రాల ప్రకటనను చూసి ఆంధ్రులెవరు ఆశ్చర్యపడనక్కరలేదని ఈ తీర్పు "మహారాజి మనవి చేసుకుంటే మరి రెండు దెబ్బలు వెయ్యమన్న" సామెతకు సరిపోయినది. ఆంధ్ర ప్రజల ఎడల శ్రీమతి గాంధీగారికి గల ద్వేషం అనుమానము ఈ ప్రకటన వలన స్పష్టపడినది.

ఎలాంటి షరతులు లేని ఆంధ్రప్రదేశ్, లేక స్నేహపూర్వక విభజనయే ఏకైక మార్గమని ముక్కోరాటి ఆంధ్రులు ముక్తకంఠంతో బక్కాపెట్టి ఘోషిస్తుంటే నేటి తరం వారినే కాక భావితరాల ఆంధ్ర ప్రజల లభ్యస్థితిని శాశ్వతంగా దెబ్బకొట్టే ఈ అవమానకర మైన తీర్పును ఆత్మ గౌరవం గల ప్రతి ఆంధ్రుడు తమ యావత్‌శక్తితో ప్రతిఘటించాలి. ప్రధానమంత్రి తీర్పు వచ్చే వరకు వేచి ఉండమని, పోర్పు వహించమని ధర్మపన్నాలు వల్లించి, ఆంధ్రుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంటే మేము ఆంధ్రుల తరపున నిలచి పోరాడతామని వాగ్దానం చేసిన మంత్రులు, శాసనసభ్యులు ఆంధ్ర జాతికి భవిష్యత్తు కోసం తమ పదవులకు రాజీనామా ఇచ్చి ప్రజలకు నాయకత్వము వహించి, ఉద్యమాన్ని లక్ష్యం సిద్ధించే వరకు కొనసాగించవలసినదిగా అభ్యర్థిస్తున్నాను.

ఆంధ్ర ప్రజానీకం ముఖ్యంగా విద్యార్థులు, యువకులు, మేధావులు, న్యాయవాదులు, వైద్యులు, ఉపాధ్యాయులు, ఎన్. జి. ఓ. లు ఈ తీర్పువల్ల కలుగబోయే విష ఫలితాలను ప్రజలకు వివరించి ఆంధ్ర ఉద్యమాన్ని సర్వోన్నత రాష్ట్రం సాధించేవరకు కొనసాగించవలసినదిగా కోరుచున్నాను.

ఆంధ్ర ప్రాంతంలోని 12 జిల్లాల ప్రజానీకం యావత్తు ఒక్కటై నిలచి ఈ తీర్పు పట్ల తమ తీవ్ర నిరసనలు ప్రకటించి సంపూర్ణ బంద్‌లు, హర్తాలు నిర్వహించి, ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింపజేసి, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకై ఆంధ్ర ప్రజాపరిషత్ ప్రారంభించే సత్యాగ్రహ సమరానికి సర్వవిధాలా సహకరించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

కేంద్రం పథకం ప్రతిఘటన : ఎన్.జి.ఓ. నాయకుల ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 27: ముల్కీ నిబంధనలపై కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పథకం కందిరీగల తుట్టెగా నిర్మాణమయి తీరుతుంది. దీనివల్ల ఒక్క సమస్య కూడా పరిష్కారం కాకపోగా, మరిన్ని సమస్యలను యిది సృష్టిస్తుంది" అని ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. వి. రామకృష్ణారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ యు. ఐ. ఎన్. శాస్త్రి నేడొక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

వారిలా తెలిపారు: 1977 ఆఖరువరకు రాజధాని నగరంలోను, 1980 ఆఖరువరకు తెలంగాణా జిల్లాలలోను ముల్కీ నిబంధనలు కొనసాగుతాయన్న ప్రకటన ఏ మాత్రం ఉపశమనం కలిగించదు. గత అనుభవం స్పష్టంగా చూస్తే కేంద్ర ఉపాధి శాసనం రెండుసార్లు పొడిగించబడినట్లుగానే యిది కూడా తప్పక పొడిగించబడుతుందని అర్థమవుతుంది. ముల్కీ నిబంధనలను సివిల్ అసిస్టెంట్ సర్జన్‌లు, తహసీల్దార్‌లు, జూనియర్ ఇంజనీర్ ఉద్యోగాలకు కూడా వర్తింపజేయడం కేవలం విక్షేపమే గనుక న్యాయరీత్యా గాని మరి రకంగా గాని యిది సమర్థనీయం కాజాలదు. త్వరలోనే ఈ నిబంధనలను యితర ఉద్యోగాన్నిటికీ కూడా వర్తింపజేసే అవకాశం వున్నది.

సమిష్టి కార్యాలయాల్లో రెండవ ఖాళీ ముల్కీకి అన్న రిజర్వేషన్ యొక్క అసలు అర్థం అది ముల్కీ వ్యక్తికనీ, మిగతాది ఎవరికన్నా యివ్వవచ్చని, అంటే అది ఎవరికీ ప్రత్యేకింపబడ వన్నట్లాట. ఈ విధంగానే సమిష్టి కార్యాలయాల్లో ఆంధ్ర ఉద్యోగుల సంఖ్య ఎన్నటికీ దిగనీకిల్లిపోదన్నారు.

"హైదరాబాద్ నగరంలో ఆంధ్రులు అనుభవిస్తున్న అవమానకర పరిస్థితులను కొనసాగించడమే కేంద్ర ప్రభుత్వ యిప్పుడు సాధించింది. ఈ పథకాన్ని అమలు పర్చడానికి న్యాయసమ్మతమైన శాసనాన్ని ప్రవేశపెట్టడం సాధ్యం కాదు గనుక ఈ పథకం వల్ల మరింతగా కోర్టు లాదేశాలకు అవకాశం ఏర్పడింది.

ఈ పథకాన్ని తెత్తిమారి రుద్దించుకోవడానికి ఆంధ్ర ఉద్యోగులు ఎన్నటికీ అంగీకరించబోరు. దీనిని ప్రతిఘటించడానికి ఎంతటి త్యాగాలకయినా. ఎలాంటి పోరాటానికైనా వారు సిద్ధపడాలి.

ఎన్. జి. ఓ. ల సంఘం కార్యనిర్వాహక వర్గం ఈ నెల 29 వ తేదీన హైదరాబాద్‌లో సమావేశమై ఈ పథకాన్ని ప్రతిఘటించడానికి తక్షణ మంతమైన కార్యక్రమాన్ని రూపొందిస్తుంది" అని వారు పేర్కొంటారు.

భారతీయ యుద్ధ ఖైదీల విడుదల

లాల్‌పూరు, నవంబరు 27 : 1971 డిశంబర్ యుద్ధంలో పట్టుబడి పాకిస్తాన్‌లో యుద్ధ ఖైదీలుగా వున్న భారతీయ సైనికులందరిని వదలి పెట్టనున్నట్లు పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జుల్ఫికర్ అలీభుట్టో నేడు ప్రకటించారు.

సింజాబులోని లాల్‌పూరులో బందిఖానాలో వున్న 617 మంది ఖైదీల సమక్షంలో ఆయన ప్రసంగిస్తూ "మీరంతా సుఖంగా యిళ్ళకు వెళ్ళండి"అని అన్నారు.

భారత యుద్ధ ఖైదీల శిబిరంలో శ్రీ భుట్టో ప్రసంగించటం యిదే మొదటి సారి.

అన్ని రైళ్లు రద్దు

జయవాడ నవంబరు 27 : ముల్కీ నిబంధనల సమస్యపై ప్రధానమంత్రి ప్రకటన అసంతృప్తి కల్గించి మళ్లీ అల్లర్లు చెలరేగ వచ్చుననే అనుమానంతో దక్షిణ మధ్యరైల్వే వారు విజయవాడ డివిజన్‌లో అన్ని రైళ్లను మళ్లీ రద్దుచేశారు నిన్న జి టి, మెయిల్ సహా కొన్ని రైళ్లు ఇవాళ నుంచీ నడుస్తాయని ప్రకటించారు అవేవీ ఇప్పుడు నడవవు.

అమోదయోగ్యంకాదు నల్గురు తెలంగాణా ఎం. పి. ల ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 27 : ఆంధ్రప్రదేశ్‌లో ముల్కీ నిబంధనల సంక్షోభాన్ని పరిష్కరించడం కోసం ప్రధానమంత్రి నేడు పార్లమెంటులో ప్రకటించిన ప్రతిపాదనలను నలుగురు తెలంగాణా ఎం.పీలు తిరస్కరించారు.

డాక్టర్ జి. ఎస్. మేల్కోటే, శ్రీ మల్లి కార్జున్, శ్రీ రామకృష్ణారెడ్డి, శ్రీ గంగారెడ్డి ఒక పత్రికా ప్రకటన చేస్తూ కేంద్రం రూపొందించిన పంచసూత్ర పథకం తెలంగాణా ప్రజలకు పూర్తిగా ఆమోదయోగ్యం కానటువంటిదని పేర్కొన్నారు. తెలంగాణా ప్రజలకు ఇది అమితమయిన భీతిని కలుగజేస్తుందని వారు తెలిపారు.

ప్రభువు:ందు నిద్రించిన
"నిరీక్షణలేని ఇతరులవలె మీరు దుఃఖపడకుడి"
"ప్రభువునందు మృతినొందువారు ధన్యులు"
ప్రియమైన మా తల్లిగారు
శ్రీమతి బుద్ధా మేరిజోసెఫ్
జననం. 1892 మరణం 19-11-72
మమ్మలను దర్శించి, ఆదరించి నూయ సాను భూతుల నందించి క్రీస్తునిరీక్షణలోను క్రీస్తు విశ్వాసములోను నడిపించి బలపరిచిన గురువులకు సంఘస్థులకు బంధు మిత్రాదులకు మా కృతజ్ఞతాభివందనములు
ఇట్లు బి. డి. యస్. విలియం, బి. జేమ్స్ రాజారావు, బి. సుందరరత్నం, బి. విల్లీ లక్ష్మీకాంతమ్మ (బిడ్డలు)

అమిత
రాబోయే ఉత్తమ మానవపత్రిక
ఎన్నో కొత్త ఆకర్షణలతో అందరూ మెచ్చేలాగ త్వరలో విడుదలవుతుంది. ఎదురుచూడండి. విడి ప్రతివెల రు. 1.50 సుమారు 200 పుటలు.
ఏజంట్లు కావాలి
సమర్థులైన ఏజంట్లు అన్ని చోట్ల కావాలి. వారికి కావలసిన ప్రతుల సంఖ్య తెలుపుతూ వివరాలకు వ్రాయండి. వి. పి. గా పంపబడును. మిగిలిపోయినవి తీసుకోబడును.
రచనలు కావాలి
అమితలో ప్రచురణకు మంచి మంచి కథలు, వినోద విజ్ఞాన హాస్య సంబంధ రచనలు పంపించగోర్తాము. వివరాలకు:
దేశసేవ ప్రచురణలు
ఏలూరు — ఆంధ్ర

కలం స్నేహితులు
100 దేశములందు గల స్త్రీ/పురుష కలం/స్నేహితులను చేసికొనండి. ప్రాస్పెక్టస్‌కై 75 పైసల స్టాంపులను పంపండి. Indian Pen Friends Club, Madras-19.

5 సం.లలో మీ అదృష్టము
తెలుసుకొనేవారు, కార్డుపై పండు పేరు, సుమారు వయస్సు, కార్డు వ్రాసే స్థలం, పూర్తి పేరు, అడ్రసు వ్రాయండి. కేరళ జ్యోతిష్య శాస్త్రరీత్యా, విద్య, వుద్యోగము, వ్యాపారం, స్త్రీసుఖము, లాటరీ, అదృష్టమేడియలు వగైరా వివరములు వ్రాసి రు.3—50కు పంపివేయబడును. వంశపారంపర్యంగా వ్రాయబడిన పండిట్‌ఖాన్ జ్యోతిష్యాలయం, గోపాలపట్నం, గంగమ్మపేట, తెనాలి (ఎ.పి.)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
వేలం నోటీసు
ఆదోని పవర్ స్టేషన్ ఆవరణలో 'ఉన్నది ఉన్నట్లే ఉన్న చోటనే' అను పద్ధతిపై తేది 19—12—72 ఉ. 11 గంటలకు APQ 965 నెంబరు పోల్ వ్యాన్ బహిరంగ వేలములో విక్రయింపబడును. ఈ బండిని తరలించుకొనగోరువారు ఆదోని ఎలెక్ట్రికల్ పవర్ స్టేషన్ ఆవరణలో దానిని ఉ. 10—30 గం. మరియు సా. 5—00 గంటల మధ్య తనిఖీ చేసికొనవచ్చును.
పాటలో పాల్గొనదలచినవారు పాటకు ముందుగా అసిస్టెంటు ఇంజనీరు, ఆపరేషన్ ఆదోని వారికి రొక్కముగా రు. 100/— డిపాజిట్ క్రింద చెల్లించవలెను. వేలము పూర్తికాగానే యీ సొమ్ము విజయము పొందిన పాటదార్లకు తిరిగియిచ్చివేయబడును. విజయము పొందిన పాటదారు, పాట పూర్తి అయినట్లు ప్రకటింపబడగానే పాట మొత్తములో 25% ను రొక్కముగా లేక డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు / ఆపరేషన్ కర్నూలు వారికి అందునట్లు పంపవలెను. తగిన అధికారమండి ఆమోదము ఉత్తర్వులు రాగానే మిగిలిన పాట మొత్తములోని వి.గిలిన మొత్తం చెల్లింపగానే యీ బండి విడుదల చేయబడును.
డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు
స్టేషన్: కర్నూలు
తేది: 21.11.72 ఆపరేషన్: కర్నూలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజాపనుల శాఖ
మురుగునీటి పథకము విభాగము
సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయం, స్పెషల్ డ్రయినేజి సర్కిల్ కిరాల.
నెం. DB/D1 1/1/2003 M/ తేది 15.11.72 టెండరు నోటీసు నెం. 16/72—73 తేది 26.10.72 కు
మొదటి సవరణ
1) ఈ ఆఫీసు టెండరు నోటీసు నెంబరు 16/72—73 ది 26—10—72 లో పేర్కొనిన అయిటెము నెంబరు 10 నుండి 12 వరకుగల పనుల కొరకు టెండర్లు అందుకొను తేది 30.11.72 నుండి ది 12.12.72 వరకు పొడిగించడమైనది.
2) టెండర్ల కొరకు దరఖాస్తులు తేది 30—11—72 సాయంత్రము 5 గం. వరకు తీసుకొనబడును.
3) టెండరు షెడ్యూళ్ళు తేది 4.12.72 నుండి 11.12.72 వరకు ఆఫీసు పని చేయు వేళలందు పని చేయు దినములలో పొందవచ్చును.
4) ఇతర షరతులలో మార్పులు లేవు.
(సం) సూపరింటెండింగ్ ఇంజనీరు
స్పెషల్ డ్రయినేజ్ సర్కిల్, కిరాల.

కడప సభ

ముల్కీ నిబంధనలరద్దు లేదా ప్రత్యేక ఆంధ్ర

కడప, నవంబరు 27 : ఆంధ్రులలో వ్యత్యాసాలను ఏర్పాటు చేస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవలసి ఉంటుందని ఇక్కడ మొన్న జరిగిన బహిరంగసభలో శాసనసభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి మంగళగిరి సమితి అధ్యక్షుడు శ్రీ గంగాధరరెడ్డి, ఎం. ఎల్. సి. శ్రీ పి. భుజంగరావులు కేంద్రాన్ని హెచ్చరించారు.

రాష్ట్రంలో వాస్తవ పరిస్థితిని కేంద్రం గుర్తించలేకుండా ఉందని శ్రీ శ్రీనివాసులు రెడ్డి అన్నారు.

ఆంధ్రులు వేరు రాష్ట్రాన్ని ఎన్నడూ కోరడం లేదని, అయితే ముల్కీ నిబంధనలు రద్దు పరచాలని, తెలంగాణా ప్రాంతీయ సంఘాన్ని, ప్రత్యేక బడ్జెట్‌ను రద్దు పరచాలని కోరుతున్నారన్నారు.

ముల్కీ నిబంధనలపై కేంద్రం న్యాయమైన వైఖరిని అవలంబించక పోతే లంగరులు ప్రత్యేక రాష్ట్రం కోరుతున్నారన్నారు. ముల్కీ నిబంధనలు కొంత కాలం వరకు అమలు పరుస్తారని తెలుస్తున్నది.

ఆంధ్ర నాయకులు దీనిని ప్రతిఘటించి తీరుతారు. ఈ విషయంలో ఆంధ్రలోని కాంగ్రెసు, కాంగ్రెసేతర శాసన సభ్యులందరు కలసికట్టుగా పోరాడాలన్నారు.

శ్రీ పి. భుజంగరావు ఎం. ఎల్. సి., శ్రీ ఎస్. సుబ్బారావు, శ్రీ ఆర్. గోపాలరెడ్డి, జి. రంగారెడ్డి ఎం. ఎల్. ఏ., మంగళగిరి సమితి అధ్యక్షులు ప్రసంగించారు. జిల్లా ఎన్. జి. వో. ల సంఘం అధ్యక్షుడు శ్రీకర రామమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ రహమతుల్లా వందన సమర్పణ చేశారు. (స్వ. వి)

రాష్ట్ర విభజన : రాజమండ్రి విద్యార్థుల ప్రకటన

రాజమండ్రి, నవంబరు27: ఒక్క ప్రాంతానికి ప్రత్యేక పథకాలు యిచ్చినందువల్ల ప్రస్తుత సమైక్యరాష్ట్రంలో విరంతరాయంగా సాగుతున్న సంఘర్షణలు, అసూయాలు తొలగించడానికిగాను ఆంధ్ర రాష్ట్రాన్ని వెంటనే వేరు పరచాలన్నదే తమ ఏకైక కోర్కె అని, నిన్న రాజమండ్రిలోని ప్రకాశం విగ్రహం వద్ద నిరశన దీక్షా శిబిరంలో విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ దాసరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు శ్రీ పి. బి. వెంగళరెడ్డి ఆంధ్రపత్రికకు విలేఖరికి తెలియజేశారు, ఈ కోర్కె సాధనకు ఆంధ్రులలో గల ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి రాష్ట్రంలోని కేంద్రంలోని అందరు ఆంధ్ర మంత్రులు శాసనసభ్యులు ఆంధ్ర ప్రాంతానికి చెందిన పార్లమెంట్ సభ్యులు రాజీనామా చివ్వాలని వారు కోరారు. ప్రస్తుత ఆందోళనపై శ్రీ పిర్జా వ్యాఖ్యను నిరసిస్తూ, కేంద్ర రిజర్వు పోలీసులను, సైన్యాన్ని ఆంధ్ర ప్రాంతం నుంచి ఉపసంహరించాలని, ఆదోని, ఒంగోలు, తెనాలిలో జరిగిన పోలీసు కాల్పులు, విజయవాడలో జరిగిన లాఠీచార్జీపై వెంటనే న్యాయ విచారణ జరిపించాలని వారు విజ్ఞప్తి చేశారు.

గడచిన 31 రోజులుగా తాము సమ్మె చెస్తున్నామని, 17 రోజులుగా 168 మంది విద్యార్థులు నిరశనదీక్ష పాటిస్తున్నారని, నవభారత్ గురుకులం వద్ద యిద్దరు విద్యార్థులు నిరవధిక నిరాహారదీక్ష పాటిస్తున్నారని వారు తెలిపారు.

శ్రీయుతులు గండ్రపు వెంకటేశ్వరరావు, తమ్మన రామకృష్ణారావు, ప్రసన్నకుమార్, నాగబండి సత్యనారాయణ, నిన్న దీక్ష నిరాహార దీక్షలో పాల్గొన్నారు. (స్వ. వి)

ఆంధ్ర నాయకుల అభీష్టం ప్రకారం పరిష్కారం

పసాదంపాడు పంచాయతీ తీర్మానం

ప్రసాదంపాడు, నవంబరు 27: ప్రసాదంపాడు గ్రామ పంచాయితీ అత్యవసర సమావేశము సర్పంచ్ శ్రీ కొమ్మా వెంకటరత్నం అధ్యక్షతన ఈ నెల 25 న జరిగింది.

ఆంధ్ర బంద్ సందర్భముగా తెనాలి, ఒంగోలు, ఆదోని పట్టణములలో ప్రశాంతముగా సమ్మె జరుపుచున్న జనబాహుళ్యముపై జరిపిన కాల్పులను నిరసిస్తూ కాల్పులలో మరణించిన మృత వీరులకు జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబాలకు మొత్తం పంచాయితీసమితి అధ్యక్షులు, మరియు సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, షరతులు లేని సమైక్య ఆంధ్రప్రదేశ్ కాని లేదా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రము ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుచూ తీర్మానించడమైనది. తక్షణమే కేంద్ర రిజర్వు పోలీసు దళమును ఉపసంహరించుకొనవలసినదిగా కోరడమైనది.

పోలీసు కాల్పులలో మృతవీరులకు మొవ్వ సమితి జోహార్లు

మొవ్వ, నవంబరు 27: ఆంధ్ర ప్రాంతములో ది. 21న తెనాలి, ఒంగోలు, ఆదోని, హైదరాబాద్ మొదలగు పట్టణములలో జరిగిన పోలీసు కాల్పుల వల్ల చాలామంది మరణించి ఉన్నారు. సదరు మరణించిన మృతవీరులకు జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబాలకు మొవ్వ పంచాయితీసమితి అధ్యక్షులు, మరియు సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, షరతులు లేని సమైక్య ఆంధ్రప్రదేశ్ కాని లేదా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రము ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వమువారిని కోరుచూ తీర్మానించడమైనది. తక్షణమే కేంద్ర రిజర్వు పోలీసు దళమును ఉపసంహరించుకొనవలసినదిగా కోరడమైనది.

బందరు

బందరు, నవంబరు 27: బందరు బియ్యం మిల్లులవారు నూనె మిల్లులవారు సమావేశమై పోలీసు కాల్పులలో మరణించినవారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆంధ్ర తెలంగాణాలకు ఆమోదయోగ్యంగా ఉండే విధంగా ముల్కీ సమస్యను పరిష్కరించవలసిందిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

ఆంధ్ర ఆర్. టి. సి. నేషనల్ వర్కర్స్ యూనియన్ వారు శ్రీ కోట వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై మృతవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

పసుమర్తి సత్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు.

ముల్కీ వ్యతిరేక ఆందోళన

విజయవాడలో యువజన కాంగ్రెసుకార్యకర్తల అరెస్టు

విజయవాడ, నవంబరు 27 : విజయవాడ పట్టణ యువజన కాంగ్రెసు పిలుపు ననుసరించి నిన్న సాయంత్రం పట్టణ యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు వెంకటేశ్వరరావు, మాజీ పురపాలక సంఘ సభ్యుడు శ్రీ శిఖామణి నాయకత్వాన యిరవై మంది యువజన కాంగ్రెసు కార్యకర్తలు 144వ సెక్షను ఉల్లంఘించి వూరేగింపు జరిపారు.

వూరేగింపు గాంధినగరం నుండి బయలుదేరి లిపెంట్ రోడ్ వెంబడి వస్త్రుండగా లక్ష్మీ టాకీస్ సెంటర్‌లో వూరేగింపుదారులను చెదిరిపోవలసిందిగా పోలీసులు హెచ్చరించారు. వూరేగింపుదారులు ఆ హెచ్చరికను, వ్యాన్‌లలో ఎక్కుచున్న హెచ్చరికను త్రోసి పుచ్చి గవర్నర్‌పేట మార్కెట్ దగ్గర నుండి మూడవ టవున్ పోలీసు స్టేషన్ దగ్గరకు చేరగా పోలీసులు వారిని కస్టడీలోకి తీసుకున్నారు.

వూరేగింపులో పాల్గొన్నవారు "ముల్కీని రద్దు చేయాలని, సి. ఆర్. పి., మిలిటరీ గో బాక్" అని, యువజన కాంగ్రెసు వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు.

ఆర్. అండ్ బి. వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ సుబ్బరాజు, టి. వి. ఎస్. ఆటోరిక్షా సొసయిటీ అధ్యక్షుడు శ్రీ పీటర్ పాల్, శ్రీ నరసరాజు కూడా పాల్గొన్నారు.

గుంటూరులో రిలే నిరాహార దీక్ష

గుంటూరు, నవంబరు27: మొన్న సాయంత్రం 4 గంటలనుంచి ఆంధ్ర, వేంకటేశ్వర విద్యార్థి కార్యాచరణసంఘం కార్యాలయం వద్ద రిలేనిరాహారదీక్ష శిబిరము ప్రారంభింపబడినది. మొన్న శ్రీ బి.రాధాకృష్ణమూర్తి (హిందూ కాలేజి) శ్రీ జి. గురుప్రసాద్ (ఎ.సి. కాలేజి) రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు.

నిన్న ఎ. సి. కాలేజి విద్యార్థులు నలుగురు సర్వశ్రీ కె. కృష్ణారెడ్డి, బి. చంద్రశేఖరరావు, ఎస్. అరుణకుమార్, ఆర్. వి. ఎస్. ఎం. శేఖర్ దీక్ష ప్రారంభించారు. (స్వ.వి)

పరిహారం చెల్లించాలి

తెనాలి, నవంబరు 27: మంగళవారం నాడు ప్రదర్శకులపై పోలీసు కాల్పులు జరిపినందుకు జనసంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ టి. రామాచార్యులు గర్హించారు. వెంటనే న్యాయ విచారణ జరుపాలన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకు అయిదువేల రూపాయల చొప్పున గాయపడిన వారికి వేయి రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలన్నారు.

నిరాయుధులైన ప్రదర్శకుల పై ఎట్టి హెచ్చరికలేకుండా సి. ఆర్. పి. కాల్పులు జరిపారన్నారు.

కేంద్రమంత్రి శ్రీ రామనివాస్‌మిర్ధా ప్రకటనను ఖండించారు. తెనాలి చూడకుండానే శ్రీ మిర్ధా ప్రకటన గావించారని శ్రీ రామాచార్యులు అన్నారు.

నెల్లూరు జిల్లాలో విద్యాసంస్థల మూసివేత

నెల్లూరు, నవంబరు 27 : డిసెంబరు నాలుగవతేదీ వరకు నెల్లూరు జిల్లాలోని విద్యా సంస్థల సమ్మెనంతటిని మూసివేస్తూ కలెక్టరు శ్రీ ఆర్. సార్థసారథి ఉత్తర్వు చేశారు. శాంతి భద్రతల పరిస్థితి దృష్ట్యా ఈ చర్య తీసుకున్నారు. (స్వ.వి.)

కేంద్ర దేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీ మిర్ధా 24 న హైదరాబాదులో పత్రికాగోష్ఠి జరిపినప్పటి చిత్రం

సమ్మెలు, లాకౌట్ లు నిషేధించే ప్రతిపాదన ఏదీ లేదు

రాజ్యసభలో కార్మికశాఖ ఉపమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 27: సమ్మెలను, లాకౌట్‌లను నిషేధించే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం ముందు లేదని మొన్న రాజ్యసభలో కార్మిక ఉపాధి శాఖ మంత్రి శ్రీ బాలగోవింద వర్మ తెలియజేశారు. అయితే, పారిశ్రామిక సంబంధాల గురించి రానున్న శాసనం వలన సమ్మెలు, లాకౌట్‌లు అనావశ్యకం కాగలవని ఆశించబడుతున్నది అని ఆయన చెప్పారు.

పారిశ్రామిక అశాంతి వలన, ప్రధానంగా ప్రభుత్వరంగం సంస్థలలో, ఉత్పత్తి తగ్గుదల వలన సమ్మెలు, లాకౌట్‌లపై నిషేధం విధించటం అవసరం కాదా ? అని డాక్టర్ కె. నాగప్పఆల్వా, శ్రీ లక్ష్మణగౌడ, శ్రీ ఎ. జి. కులకర్ణి ప్రశ్నించారు.

ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో సమ్మెలకు దిగటం, లాకౌట్‌లు ప్రకటించటం కూడదు అని శ్రీ వర్మ అంగీకరించారు. కేంద్ర ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మికమంత్రి సూచనపై ఈ విషయం గురించి, చర్చించారని, అయితే వారి మధ్య అంగీకారం కుదరలేదు అని ఆయన తెలియజేశారు.

సమ్మెలకు వివిధ యూనియన్‌ల మధ్య పోటీలు స్వార్థాలు ముఖ్య కారణం కాదా ? అని శ్రీ లక్ష్మణగౌడ అడిగారు.

వివిధ యూనియన్‌ల మధ్య పోటీ నివారణకు ఉపాయాలను అన్వేషించవలసిందిగా, కేంద్ర ట్రేడ్ యూనియన్‌లను కోరటం జరిగిందని, "పరిమితమైన ఒప్పందం" వారు కుదుర్చుకున్నారని, శ్రీ బాలగోవింద వర్మ పేర్కొన్నారు. దీనిని యజమానులతోను ట్రేడ్ యూనియన్‌లతోను ప్రభుత్వం జరిపిన చర్చలను పురస్కరించుకొని, ప్రభుత్వము పారిశ్రామిక సంబంధాల బిల్లును రూపొందిస్తున్నదని ఆయన అన్నారు.

దేశంలో అభివృద్ధికి సంబంధించి రాగల 10 సంవత్సరాలలో సమ్మెలను లాకౌట్‌లను నిషేధించాలని ప్రణాళిక శాఖ సహాయ మంత్రి చేసినట్లుగా వచ్చిన ప్రకటన గురించి శ్రీ ఎ. జి. కులకర్ణి ప్రశ్నించగా, దేశ శ్రేయస్సు కాంక్షించే ప్రతి ఒక్కరూ దాన్ని సమర్థించగలరు అని శ్రీ వర్మ పేర్కొన్నారు.

ముల్కీ అమలులో జాప్యం అశోక్‌సింగ్ విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 27 : ముల్కీ నిబంధనలను అమలు చేయటంలో జరుగుతున్న జాప్యాన్ని విద్యుత్ సంస్థ కార్మిక సంఘం తెలంగాణా విభాగం కార్యదర్శి శ్రీ అశోక్‌సింగ్ విమర్శిస్తూ, దేశంలో అత్యున్నత న్యాయస్థానం యిచ్చిన ఒక తీర్పుపై ఇటువంటి వివాదం రావటం శోచనీయమని ఖండించారు.

శాంతియుతంగా ఆందోళనలు జరుపుతున్న తెలంగాణా ప్రజలను పోలీసు బలగంతో రెచ్చగొట్టవద్దని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

డాక్టర్ డి. జగన్నాథరెడ్డి

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులుగా తిరిగి నియామకం

హైదరాబాద్, నవంబరు 27: డాక్టర్ డి. జగన్నాథరెడ్డిని, శ్రీ వేంకటేశ్వరవిశ్వవిద్యాలయం ఉపాధ్యక్షునిగా మరొక పదవీకాలం పాటు 1972 ఆగస్టు 11 వ తేదీనుంచి లెక్కగా ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ నియమించారని ప్రభుత్వగెజిట్ ప్రకటన ఒకటి తెలియచేస్తున్నది.

ఆంధ్రుల శ్రేయస్సుకు వ్యతిరేకంగా ప్రకటనలు

ఎం.ఎల్.ఎ.లకు కాశీ విశ్వనాథ్ తీవ్ర హెచ్చరిక

కర్నూలు, నవంబరు 27: ఆంధ్ర ప్రాంతం మంత్రులు అనుసరిస్తున్న గట్టి వైఖరి ఫలితంగా రాష్ట్ర మంత్రివర్గం పునర్నిర్మాణం జరిగే పక్షములో తమకు మంత్రి పదవులు రావచ్చుననే దురాశలో కొంత మంది ఆంధ్ర శాసనసభ్యులు, పెద్దలు ఆంధ్రుల శ్రేయస్సుకు వ్యతిరేకంగా ఉండే ప్రకటనలు చేస్తున్నారనీ, వారి స్వలాభ వైఖరిని ప్రజలు క్షమించరనీ, వారిని ద్రోహులుగా పరిగణిస్తారనీ ఆంధ్ర హక్కుల రక్షణ సంఘం సమావేశకర్త శ్రీ కాశీ విశ్వనాథం ఒక ప్రకటనలో తీవ్రంగా హెచ్చరించారు.

ప్రజలు తమ వైఖరిని క్షమించబోరనే విషయాన్ని గుర్తించి ఈ శాసనసభ్యులు, పెద్దలు మెలగాలని కూడా ఆయన హెచ్చరించారు.

ఆదోనిలో మంత్రుల పర్యటన

ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఇతర ఆంధ్ర ప్రాంతం మంత్రులు శ్రీ చల్లా సుబ్బారాయుడు, శ్రీ పి. చలపతిరెడ్డి, శ్రీ పి. గోపాలనాయుడు, శ్రీ డి. మునిస్వామి నిన్న ఆదోనిలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి అక్కడ పోలీసు కాల్పులలో గాయపడి చికిత్స పొందుతున్నవారిని పరామర్శించారు. ఆసుపత్రిలో రాళ్ల దెబ్బలు తగిలి చికిత్సపొందుతున్న పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ చలపతిరావును కూడా మంత్రులు పరామర్శించారు. పోలీసు కాల్పులలో గాయాలు తగిలి ఆసుపత్రిలో ఉన్న శ్రీయుతులు వీరప్పకాశయ్య (25 సం. లు), వీరప్ప (30 సం. లు), పహబూబ్ అలీ (32 సం. లు), కున్నుర్ (10 సం. లు), జకరయ్య (12 సం. లు), దేవేంద్రప్ప (18 సం. లు), చికిత్సకపొందుతున్నారు. శ్రీ విశ్వనాథం శ్రీ వీరన్న అనే వారు కర్నూలులో చికిత్సపొందుతున్నారు.

పోలీసు కాల్పులలో మృతుల కుటుంబాలకు, గాయపడినవారికి సహాయం చేసే విషయమై మంత్రులు జిల్లా రెవిన్యూ అధికారితోనూ, జిల్లాపరిషత్ అధ్యక్షునితోనూ, ఇతర అధికారులతోను చర్చలు జరిపారు.

ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ వెంకటేశ్వరరావు మంత్రులకు ఒక విన్నపత్రం సమర్పించారు. పోలీసుకాల్పులపై న్యాయ విచారణ జరిపించాలని, బార్ అసోసియేషన్, పట్టణ కాంగ్రెసు, విద్యార్థులు, ఎన్. జి. ఓ. లు కోరుతున్నారు.

కాంగ్రెసు సంతాపం

ఆదోని పట్టణ కాంగ్రెసు సంఘం నిన్న

కర్నూలు జిల్లాలో

అభివృద్ధి పనుల తీరు : కలెక్టర్ వివర్శ

కర్నూలు, నవంబరు 27: ప్రపంచబ్యాంకుకు సంబంధించిన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు పథకం పరిశీలక సంఘం కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీ టి. ఎన్. జి. రావు అధ్యక్షతను ఈ మధ్య నందూకొట్కూరులో సమావేశమై బావుల త్రవ్వకం, విద్యుత్ మోటార్లు, భూమి అభివృద్ధి పనులు, ఆయిల్ ఇంజన్‌లు, బావుల త్రవ్వకం మొదలైన 700 పనులకు సుమారు రు. 10 లక్షలు మంజూరు చేసింది.

ఈ పథకంక్రింద జరుగుతున్నవని సంతృప్తికరంగా లేదని కలెక్టర్ విమర్శించారు. మంజూరు చేసిన మొత్తాన్ని సకాలంలో ఖర్చు చేయాలని ఆయన చెప్పారు. స్వ.వి

కాకినాడలో విద్యార్థి మండలి రద్దు

కాకినాడ, నవంబరు 27 : ముల్కీ నిబంధనల రద్దు ఆందోళన సందర్భంలో ఏర్పాటు అయిన కాకినాడ విద్యార్థి మండలి రద్దు అయినట్లు మండలి అధ్యక్షుడు శ్రీ కె. బస్తీ ఆలీ ఖాన్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. అయితే ముల్కీ ఉద్యమంలో విద్యార్థుల పాల్గొంటారని ఆయన తెలిపారు. (స్వ.)

డి ఎం కె పై ఆరోపణలు :

కోరుకు వెళ్లేది లేదని ఎం జి.ఆర్. స్పష్టీకరణ

వెల్లూరు, నవంబర్ 26 : డి. ఎం. కె. ప్రభుత్వంపై తాము చేసిన ఆరోపణలను కోర్టుకు నివేదించమని ముఖ్యమంత్రి కరుణానిధి, విద్యామంత్రి శ్రీ నెడుంజెలియన్‌లు అంటున్నారనీ, అంతే తాము విధంగా చేయబోమని, అలాచేస్తే వాటిని గురించి కోర్టు వెలుపల ఏమి చెప్పటానికి అవకాశం వుండదనీ అన్నా డి. ఎం. కె. వాయుకుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్ గత రాత్రి గుడియాత్తంలో జరిగిన ఒక బహిరంగసభలో అన్నారు.

డి.ఎం.కె. మంత్రివర్గాన్ని క్రిందికి దింపే నిమిత్తం (పజాబలాన్ని సంఘటితం చేయగలమనీ, తప్పని పరిస్థితులోగాని కోర్టుకు పోమనీ ఆయన అన్నారు.

తమ పార్టీ కార్యకర్తలపై పోలీసు దమన నీతి కొనసాగేటట్లయితే దెబ్బతిన్న కార్యకర్తల కుటుంబాల సభ్యులు, యితర ప్రజలు పోలీసుల ఇళ్ళకు వెళ్ళి, పోలీసులవల్ల కలుగుతున్న బాధలను గురించి వారి కుటుంబ స్త్రీలకు వివరించి, మానవత్వం ప్రదర్శించవలసిందని అర్థించుకోగలరని శ్రీ రామచంద్రన్ అన్నారు.

అధినరేఖ గుర్తింపు సమస్య

సిద్ధాంతాలు ప్రాతిపదికగా పరిష్కారం: భుట్టో వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 27 : జమ్మూ, కాశ్మీర్‌లో అధినరేఖ గుర్తింపుపై భారత్, పాకిస్తాన్ సైన్యాధిపతుల మధ్య లాహోర్‌లో జరగనున్న సమావేశంలో సిద్ధాంతాలు" ప్రాతిపదికగా పరిష్కారం కుదిరే వీలున్నదని, పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ భుట్టో నిన్న పెషావర్‌లో బహిరంగ సభలో పేర్కొన్నారు.

తార్కికమైన" చర్చల ద్వారా న్యాయమైన పరిష్కారం సాధ్యమని తమ దృఢ విశ్వాసమని శ్రీ భుట్టో చెప్పినట్లు పాకిస్తాన్ రేడియో తెలియ జేసింది.

ఒత్తిడులకు లొంగ బోమని, కాని ఆదేశాలకు లోనుకాకుండ ప్రశాంత చిత్తంతో నిర్ణయాలు చేయవలసి ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ గుర్తింపు, పాకిస్తాన్ ఆంతరంగిక సమస్యలను గురించి ఆయన తమ ప్రసంగంలో హెచ్చుకాలం మాట్లాడారు.

సమితిలో బంగ్లాదేశ్ ప్రవేశం గురించి యుగోస్లావియా ప్రతిపాదించిన తీర్మానాన్ని పాకిస్తాన్ యుద్ధ కైదీల బదలాయింపు గురించి అర్జెంటీనా తలపెట్టిన తీర్మానాన్ని కలపాలని ఆయన అన్నట్లు పాక్ రేడియో తెలిపింది.

వాయవ్య సరిహద్దు రాష్ట్రం పర్యటన ముగించుకుని శ్రీ భుట్టో నేడు రావల్పిండి తిరిగి వచ్చారు.

—:o:—

యుద్ధ కైదీల విడుదల సమస్య

భుట్టో నిర్లిప్తత

న్యూఢిల్లీ, నవంబరు 27: "మన భూభాగాలను తిరిగి పొందడానికిగాని, యుద్ధ కైదీలను విడుదల చేయించుకొనడానికిగాని మనం తొందరపడటంలేదు. తొందరపాటుతో మనం ఎట్టి తప్పుడు నిర్ణయం తీసుకోము" అని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ భుట్టో అన్నట్లు కరాచీనుంచి వెలువడే వార్తా పత్రిక "డాన్" తెల్పింది.

భారతీయులు ప్రాన్వదృష్టితో, సంకుచిత మనస్తత్వంతో వ్యవహరిస్తున్నట్లు శ్రీ భుట్టో వాయవ్య సరిహద్దు రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో జరుపుతున్న పర్యటన సందర్భంగా ఆరోపించారని డాన్ పత్రిక విలేఖరి తెల్పాడు.

తానొకకనువారి (భారతీయుల) స్థానంలో ఉండి ఉంటే భారత ఉపఖండంలో శాంతి సౌభాగ్యాలను కాపాడేందుకు పాక్ ఆక్రమిత ప్రాంతాలనుంచి ఉపసంహరించుకుని, యుద్ధ కైదీలను విడుదలచేసి ఉండేవారమని కూడా శ్రీ భుట్టో అన్నట్లు ఆయన వివరించారు.

పాకిస్తాన్ బలవంతంగా ఒక నిర్ణయానికి వచ్చేట్లు చేయడానికి భారతదేశం యుద్ధ కైదీలను విడుదల చేయకుండా ఉన్నదని శ్రీ భుట్టో వాదించారు.

భారతదేశం ఇలా ఎంతకాలం పాక్ భూభాగాలను ఖాళీచేయకుండాను, యుద్ధ కైదీలను విడుదల చేయకుండాను ఉంటుందని ఆయన ప్రశ్నించారు.

జమ్ము—కాశ్మీర్‌లో అధినరేఖ గుర్తింపు విషయమై ఏర్పడిన ప్రతిష్టంభనను ప్రస్తావించి, ఏ స్థాయిలోనైనా సరే భారతీయ నాయకులతో చర్చలు జరపడానికి తాము సిద్ధంగా ఉన్నామని శ్రీ భుటో అన్నారు.

శ్రీ జి. ఎల్. ఎమ్మయ్యసెట్టి అధ్యక్షతన సమావేశం జరిపి పోలీసు కాల్పులలో మరణించినవారి పట్ల శ్రద్ధాంజలి ఘటించారు. గాయపడినవారి పట్ల సంతాపం ప్రకటించారు. పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరిపించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

కర్నూలుజిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నిన్న శ్రీ బి. పుల్లన్న అధ్యక్షతన సమావేశం జరిపి ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా తీర్మానం ఆమోదించారు. పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరపాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. (స్వ. వి.)

కటక్ ఉప ఎన్నిక

పోలింగ్ ప్రారంభం

కటక్, నవంబరు 27: ఒరిస్సా శాసన సభకు కటక్ నియోజకవర్గం నుంచి జరిగే ఉప ఎన్నికలో పోలింగ్ నేటి ఉదయం 8గంటలకు ప్

ఆంధ్ర మంత్రుల, ఉద్యోగుల అసంతృప్తి: తెలంగాణవారి పైచేయి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 27: ముల్కీ సమస్యను గురించి ప్రధాన మంత్రి చేసిన ప్రకటనపై ఆంధ్ర మంత్రులు ఉద్యోగులలో అసంతృప్తిభావం గోచరించగా తెలంగాణా మంత్రులలో అటువంటి అసంతృప్తి కన్పించ లేదు.

తెలంగాణా ఉద్యోగులు మంటుకు తాము కోరిన దంతా రాలేదని చెబుతున్నా యిది వరకు తహసీల్దార్లు వరకే ఉన్న రక్షణలు సివిల్ అసిస్టెంట్ సర్జన్, జూనియర్ ఇంజనీర్లవరకు వెళ్లడమే గాక జిల్లాలో మొదటి గెజిటెడ్ గాక రెండవ గెజిటెడ్ ఉద్యోగం వరకు ప్రాంతీయీకరణ చేయడం అనేది కూడా వారికి అనుకూలమైన నిర్ణయమే. శాఖాధిపతి క్రింది ఉద్యోగం వరకు ప్రాంతీయీకరణ చేయాలనివారు కోరుతున్నారు.

తెలంగాణా వారికి అనుకూలించే శాఖలలో తహసీల్దార్ నుంచి కొత్తగా కొన్ని యితర శాఖలు చేరినా ఆంధ్రులకు లాభించే శాఖలలో రక్షణ కల్పించక పోవడం ఆంధ్ర ఉద్యోగులు విమర్శిస్తున్నారు. ఆంధ్ర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఆంధ్ర మంత్రులను తెలంగాణా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తెలంగాణా మంత్రులను కలుసుకున్నారు. రాజధాని నగరంలో ప్రధాన మంత్రి ప్రకటన ఇవాళ వస్తుందని స్థైర్యం లారీలలో ముఖ్య నీధుల గుండా తిరిగారు. 233 మందిని పోలీసులు ఈ ఉదయం నిర్బంధంలోకి తీసుకున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేటి ఉదయం మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం, మంత్రి శ్రీ బసిరెడ్డితో మాట్లాడారు.

ఉపముఖ్యమంత్రి కర్నూలు నుండి 10.30 గంటలకు వచ్చి 11 గంటలకు మంత్రి రాజాసాగి సూర్యనారాయణరాజు క్వార్టర్లో నివాసంలో జరుగుతున్న ఆంధ్ర మంత్రుల సమావేశానికి హాజరయ్యారు. ఆ సమావేశానికి శ్రీ రాజాసాగి సూర్యనారాయణరాజు, శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీ పి. బసిరెడ్డి, శ్రీ మూర్తిరాజు, శ్రీ మునిస్వామి శ్రీ చల్లా సుబ్బారాయుడు, శ్రీ కృష్ణమూర్తినాయుడు శ్రీ బత్తిన సుబ్బారావు హాజరయారు. శ్రీ భగవంతరావు, శ్రీమతి జయప్రద, శ్రీ కె. గోపాలనాయుడు కొంచెం ఆలస్యంగా వచ్చి మిగతా వారికన్నా ఒక అయిదు నిముషాలు ముందు వెళ్లారు.

మంత్రులు శ్రీ లక్ష్మణదాసు, శ్రీ భాటం శ్రీరామమూర్తి శ్రీ మండలి వెంకట్కృష్ణారావులు హాజరుకాలేదు. తమకు ఆహ్వానం రానందున తాము వెళ్లలేదని వీరిస్తే వెడతమని, కొందరిని వారు పిలిచినట్లు తమకు చెప్పారని ఆ ముగ్గురిలో ఒకరు అన్నారు.

రాజధాని నగరంలో సమాన హక్కులు కావాలన్న ఆంధ్రమంత్రుల కోర్కెలు ఫలించలేదు. విద్యామంత్రిలాలో ప్రవేశం మనిషి అంటే చేసుకున్న ఒప్పందాలు తెలియస్తామన్నారు గాని ఉద్యోగాల మాట ఎత్తలేదు. పోలీసు శాఖలో సమిష్టిగా సిబ్బంది ఉంటూన్నారు. సచివాలయం, ఉమ్మడి కార్యాలయాలు, శాఖాధిపతుల కార్యాలయాలలో ఇది వరకు వరకే 2:1 ఆంధ్ర తెలంగాణా నిష్పత్తి ఉద్యోగాలలో ఉంటుంది, తెలంగాణా ప్రాంతీయ సంఘం, ప్రత్యేక బడ్జెట్, ప్రత్యేక రక్షణలు వెంటనే పోవాలన్న దానిని గురించి ప్రధానమంత్రి ఏమీ పేర్కొనలేదు. ఈ విషయాలన్నింటి గురించి ప్రధానితో మాట్లాడడానికి పార్లమెంటులోని ఆంధ్ర సభ్యులు నేడు ప్రధానిని సాయంత్రం ఆరు గంటలకు కలుస్తున్నారు.

రాజధాని నగరంలో ముల్కీ నిబంధనలు 1974లో అంతం చేస్తామని అయినా చెప్పి ఉంటే ఆంధ్ర ప్రాంత ప్రజను కొంత సాంత్వనం చేసినట్లవుతుందని ఆంధ్ర మంత్రులభావించినట్లు తోస్తున్నది.

ఇప్పుడు వారిని ఎంత వరకు పూరించగలరో మంత్రులకు ధైర్యం ఉన్నట్లు కన్పించదు. రాజధాని నగరంలో రెండవ తరగతి పౌరులుగా ఉండే స్థితిపోతుంది అని చెప్పడానికి వారికి బలమైన దాఖలాలు దొరకలేదు.

ఆంధ్ర మంత్రులలో ఒక వర్గం ప్రధాన మంత్రి చెప్పిన తరువాత కేంద్ర నాయకత్వం చెప్పింది ఒప్పుకుంటామని చెప్పిన తరువాత దానిని బస్సుకు తీసకలసిందేనని అంటున్నారు. నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ కేంద్రానికి ఇది వరకే తాము అధికారం యిచ్చినప్పుడు కాంగ్రెసు పక్షంలోని వారిగా సాయిందని వారి భావం. వారు సాధించినని ఏమనుకుంటున్నారంటే (1) రాజధాని నగరంలోని ఉమ్మడి కార్యాలయాలలో ఆంధ్ర తెలంగాణా ఉద్యోగాలు 2:1 ఉన్నాయి. (2) తహసీల్దార్ వరకు పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం రక్షణ ఉంటాయి. (3) రాజధానిలో విద్య సౌకర్యాలు లభనంగా యిస్తామన్నారు. (4) కాలపరిమితి మీరే చెప్పండి అని మనం అన్నాం గనుక రాజధానికి 1977, జిల్లాలకు 1980 పెట్టారు.

అధికసంఖ్యాకుల అభిప్రాయం

ఆంధ్ర మంత్రులలో అధిక సంఖ్యాక అభిప్రాయం ఇలా ఉంది: రాజధానిలో ఉద్యోగాల విషయం కేంద్రం చెప్పలేదు. తహసీల్దారు ఉద్యోగాన్ని మించే ప్రాంతీయీకరణలో డాక్టర్లను, ఇంజనీర్లను కూడా చేర్చారు. తెలంగాణాకు రక్షణలు కొనసాగించినంత వరకు ఆంధ్ర ప్రాంతానికి కూడా రక్షణలు ఉండవలసింది. ప్రత్యేక బడ్జెట్, ప్రాంతీయ సంఘం రద్దు గురించి ప్రస్తావనలేదు. ఒప్పందం అనేది లేకుండా ఆంధ్రులకు రాజధానిలో న్యాయం జరుగుతుందని ఎవరయినా పెద్ద మనుషులు ఒప్పందం చేసుకున్న ఒప్పందాలు తెలియస్తున్నవి.

అసంతృప్తి కలిగించలేదు

తెలంగాణా ప్రాంత ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునిగా యీ ప్రతిపాదనలు నాకు అసంతృప్తి కలిగించలేదు అని శ్రీ అంజయ్య అన్నారు.

ప్రాంతీయ సంఘం ప్రత్యేక బడ్జెటు గూర్చి ప్రధానమంత్రి ఏమి చెప్పక పోవడం తెలంగాణా మంత్రులకు తృప్తినిచ్చింది. ప్రాంతీయీకరణలో కూడా కొన్ని అంశాలు వారు కోరినది లభించటం వారికి సంతోషం కలిగించింది.

ముల్కీ నిబంధనలు పూర్తిగా అమలు చేయాలనే వర్గం నిరుత్సాహపడింది.

శ్రీ అంజయ్య గదిలో జరిగిన సమావేశానికి మంత్రులు శ్రీ రాజారాం, శ్రీ మాణిక్ రావు, శ్రీ ప్రభాకరరెడ్డి, శ్రీ దీపారావు, శ్రీ జడపారెడ్డి, ఉపముఖ్యమంత్రి శ్రీ జగన్నాథరావు హాజరైనారు.

తాము యిదివరకు చేసిన ప్రకటన గూర్చి ఆంధ్రుల హక్కుల రక్షణ విషయంలో ప్రజాభిప్రాయం అని చెప్పిన 15 మంది ఆంధ్రమంత్రులలో ఎందరు తాము చెప్పిన వాటి కోసరం పదవులకు రాజీనామా యిస్తారనేది వేచి చూడదగిన విషయం.

మంత్రుల ఇళ్లదగ్గర సత్యాగ్రహం

తెలంగాణా విద్యార్థి సంఘాలవారు తెలంగాణా మంత్రుల యిళ్ల దగ్గర కొన్ని చోట్ల సత్యాగ్రహం మొదలు పెట్టారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రధాన మంత్రి ప్రకటన తరువాత ఎప్పుడూ డబ్బు రాబట్టుకునే చెక్ లాంటిదిలా వున్నదన్నారు. 1977 లో వచ్చే కొత్త ప్రభుత్వం దాన్ని అమలు చేయవలసి వున్నదన్నమాట. ఇది చాలా నిస్పృహకరంగా వుంది.

ఆంతరంగిక భద్రతా చట్టం అమలు

కృష్ణా జిల్లాలో రాఘవేంద్ర రావు సహా 32మంది అరెస్టు

విజయవాడ, నవంబరు 27: జిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొల్లి రాఘవేంద్రరావును, మచిలీపట్నానికి చెందిన అడ్వకేటు శ్రీ పెద్దిని కృష్ణమూర్తి, శ్రీ కొనకళ్ల గణపతిని నేడు అరెస్టు చేశారు. వీరిని ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపించినట్లు జిల్లా పోలీసు అధికారి శ్రీ కె. వి. శ్రీరాంమూర్ పేర్కొన్నారు. ముల్కీ వ్యతిరేకోద్యమం సందర్భంగా రాష్ట్రంలో అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టులు చేయటం యిదే మొదటి సారి.

ముల్కీ నిబంధనలు అమలుపై నేటి ఉదయం ప్రధాని పార్లమెంటులో చేసిన ప్రకటన దరిమిలా జిల్లాలో "హింసాత్మక ఆందోళన" చర్యలు పెచ్చరిల్లకుండా అరికట్టే నిమిత్తం పోలీసువారు నేటి సాయంకాలానికి సైముగ్గురినపో 32మందిని అరెస్టు చేశారు.

విజయవాడలో నేటి సాయంకాలానికి 12 మందిని అరెస్టు చేశారు. 17 మందిని గుడివాడలో అరెస్టు చేశారు.

అరెస్టుల సంఖ్య ఎక్కువ కాగల అవకాశాలున్నాయి. విజయవాడ పట్టణంలో స్థానికులు సి. ఆర్. పి. దదాలు కూడా ఎట్టి పరిస్థితిలోనైనా ఎదుర్కొనేటందుకు సమాయత్తం చేయబడారు.

144వ సెక్షన్ ధిక్కరించి ప్రదర్శనలు

విజయవాడలో 80 విద్యార్థుల అరెస్టు

విజయవాడ, నవంబరు 27: నల్ల జెండాలు, నల్లబ్యాడ్జీలు ధరించి ముల్కీ వ్యతిరేక నినాదాలు చేస్తూ గవర్నరుపేట బిసెంట్ రోడ్డు ఏలూరు రోడ్డుల కూడలి వద్దకు చేరిన 80 మంది విద్యార్థులను పోలీసులు నేడు 144వ సెక్షన్ ధిక్కరించిన నేరంపై "అరెస్టు" చేశారు.

నల్లజెండాల నిరసన దినంగా విద్యార్థులు యీ రోజును పరిగణిస్తున్నట్లు నిన్ననే ప్రకటించారు. నేటి ఉదయం 9 గంటలు ప్రాంతంలో డి. యస్. పి. బంగళాకు ఎదురుగా మున్న పి. డబ్ల్యు. డి. పైదానంలో నలుగురు, నలుగురు చేరారు. హఠాత్తుగా పోలీసు కాల్పులలో సురణించిన అమర వీరులకు జోహార్లర్పించారు. అటు తరువాత నలుగురు, నలుగురు జట్లుగా, ముల్కీ 'డౌన్, డౌన్', సి.ఆర్.పి. 'డౌన్ డౌన్' "సి. ఆర్.పి. గో బ్యాక్", "న్యాయ విచారణ జరపాలి" లాంటి నినాదాలతో నల్ల జెండాలను పట్టుకుని వారు కలెక్టర్ మకాం, ఆర్. డి. వో. కార్యాలయం, మ్యూజియం రోడ్డుల మీదుగా గవర్నర్ పేటసెంటర్కు చేరుకుని నినాదాలు చేస్తూ గుమికూడారు. కొందరు బైటాయించటానికి ప్రయత్నం చేశారు. పోలీసులు పలువురు విజయవాడ కార్యాచరణ సంఘ నాయకులు సహా 80 మందిని లారీ యెక్కించుకుని తీసుకొని పోయారు. కస్టడీలోకి తీసుకొనబడిన వారిలో శ్రీయుతులు వి. టి. ఎం. ప్రసాద్ కె. బి. యస్. కళాశాల, ప్రసాద్కమలాకర రావులు, భానుమూర్తి మున్నగు వారున్నారు. నేటి ప్రదర్శనలు అవాంఛనీయ సంఘటనలు లేకుండా జరిగాయి. సర్కిల్ యిన స్పెక్టర్ శ్రీ పిళ్ళాసత్యనారాయణ కడుదక్షతతో వ్యవహరించి విద్యార్థుల ఆవేశం కట్టుదప్పకుండా చూశారు.

ప్రధాని ప్రకటన దృష్ట్యా

రాష్ట్రంలో భద్రతకై పెక్కుమంది అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 27: ముల్కీ నిబంధనల సమస్యపై కేంద్ర ప్రభుత్వం ప్రకటన వెలువడుతున్నందున ముందు జాగ్రత్త చర్యలు దృష్ట్యా రాష్ట్ర మంతటా పెక్కుమందిని పోలీసులు నేడు నిర్బంధంలోకి తీసుకున్నారు.

వివిధ సెక్షన్ల క్రింద అనేక మందిని నిర్బంధంలోకి తీసుకోగా, 151 సి. ఆర్. పి. సి. క్రింద 150 మంది సంఘ వ్యతిరేకశక్తులను అరెస్టు చేశారు.

ఆంతరంగిక భద్రత చట్టం క్రింద కొంత మందిని నిర్బంధంలోకి తీసుకోవడానికి అనేక వారెంట్లు జారీ చేయబడినవి. ఈ చట్టం క్రింద ఇంత వరకు ముగ్గురిని కరీంనగర్లో నిర్బంధంలోకి తీసుకున్నారు.

జంట నగరాలలో విద్యార్థులు నారాయణగుడా కూడలిలో, సత్యాగ్రహం చేస్తున్నారు. ఈ సందర్భంలో నిషేధాజ్ఞలను ఉల్లంఘించి సందుకు బారికలతో సహా 30 మంది విద్యార్థులను అరెస్టు చేశారు.

తెలంగాణా విద్యార్థుల కేంద్ర కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. శ్రీధర రెడ్డి నాయకత్వాన 50 మంది విద్యార్థులు పంచాయితీరాజు శాఖమంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి ఇంటికి వెళ్లి ఆయనను రాజీనామా చేయాలని కోరారు.

అంతకు ముందు, మంత్రిని ఘెరావో చేయాలని విద్యార్థులు నిర్ణయించారు. కాని మంత్రి ఇంటికి కొద్ది గజాల దూరంలోనే పోలీసులు విద్యార్థులను ఆపివేశారు.

శ్రీ శ్రీధరరెడ్డిని, మరి నలుగురు విద్యార్థులను మంత్రిని కలుసుకోడానికి అనుమతించారు. వీరితో తాను మాట్లాడుతానని మంత్రి అన్నారు. కాని వచ్చిన ఇతర విద్యార్థులను కూడా లోపలికి రానివ్వాలని శ్రీధరరెడ్డి ప్రభృతులు పట్టుపట్టారు. కొంతసేపు చర్చ జరిగిన పిదట వచ్చిన 50 మంది విద్యార్థులు ఇంటి ఆవరణలో బైటాయించారు.

ముల్కీ గురించి శ్రీ హయగ్రీవాచారి, విద్యార్థులకలసి అరగంటకుపైగా చర్చించారు. ఆ తర్వాత విద్యార్థులు ఒక లిఖిత ప్రకటన రాసి రాజీనామా ఇవ్వవలసిందిగా మంత్రిని కోరారు. కాని మంత్రి ఇందుకు నిరాకరించారు.

ప్రధాన మంత్రి ప్రకటన ప్రజలకు సంతృప్తి కలిగించక పోతే మీరు రాజీనామా చేస్తారా అని విద్యార్థులు ఆయనను అడిగారు.

ప్రధాని ప్రకటన రానివ్వండి. అప్పుడు చూదాము, అని మంత్రి అన్నారు.

దానిపై విద్యార్థులు వెళ్లిపోయారు.

మరి కొందరు విద్యార్థులు రవాణామంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి ఇంటికి వెళ్లారు.

ఇదిలా ఉండగా జంటనగరాలలో పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. నవివాలయం వద్ద గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నారు. అనుమతి లేకుండా ఎవరినీ లోపలికి పోనివ్వడం లేదు.

మరో 8 ఏండ్లు ముల్కీ అమలు

(1 వ పేజీ తరువాయి)

పరిస్థితిపై ఈ సభలో గత వారంలో చర్చ జరిగింది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో దవర్జన్య సంఘటనలు జరిగి ప్రాణనష్టం, ప్రభుత్వానికి ఆస్తి నష్టం సంభవించింది. ఈ పరిణామాలు సభలో ఉన్న మనకు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు తీవ్ర వేదన కలిగించాయి.

ప్రజలను శాంతపరచాలని, విశ్వాసాన్ని పునరుద్ధరించే వాతావరణాన్ని కలిగించాలని నేను రాష్ట్రంలోని అన్ని వర్గాలవారికి, అన్ని రాజకీయ పార్టీల వారికి విజ్ఞప్తి చేశాను.

రాష్ట్రంలోని నాయకులు కలసి కూర్చుని తమలోతాము చర్చించుకొనడం ద్వారా ఒక అంగీకారానికి రావడం సాధ్యమేనని మనం ఆశించాము. ఏమైనప్పటికీ, మనం ఆశించినట్లుగా జరుగలేదు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గ సహచరులు ముల్కీ నిబంధనలకు సంబంధించిన అన్ని విషయాలపై నా నిర్ణయాలు తీసుకోవలసినదిగా కేంద్రప్రభుత్వాన్ని కోరారు.

గత కొద్ది వారాలలోనూ నేను, నా సహచరులు ఆంధ్రప్రదేశ్ నాయకులతోను, వివిధ వర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులతోను చర్చలు జరిపాము. ప్రస్తుతం పున్న సమైక్య రాష్ట్ర పరిధిలోనే పరిష్కారం కనుగొనాలని ఆంధ్రప్రదేశ్‌లోని అధిక సంఖ్యాక ప్రజలు వాంఛిస్తున్నారని ఈ చర్చల ద్వారా విదితమైంది.

ఈ సమస్యలో ఇమిడివున్న అన్ని అంశాలను ఎంతో శ్రద్ధగా పరిశీలించిన మీదట ఈ ప్రకటన ద్వారా సభవారికి, మేము తీసుకున్న నిర్ణయాలను తెలియ పరుస్తున్నాను.

1956 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పుడు, ప్రభుత్వోద్యోగాలలో తెలంగాణా ప్రజలకు కొన్ని రక్షణలు అవసరమని గుర్తించబడింది. అప్పుడు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన ప్రతినిధులచే అంగీకృతమైన ఒక పథకం రూపొందించబడింది.

జాతీయ విధానం ప్రకారం ఇతర ప్రాంతాలలో ప్రభుత్వోద్యోగాల విషయంలో "స్థానిక నివాసార్హత"అనే పద్ధతి తొలగించబడింది. అయినా, తెలంగాణా ప్రాంతంలో స్థానిక నివాసార్హత ప్రాతిపదికపై సబార్డినేట్ సర్వీసులో నియామకాలకు గాను 1957లో పబ్లిక్ ఎంప్లాయిమెంట్ చట్టాన్ని (స్థానిక నివాసార్హత) పార్లమెంటు ఆమోదించింది. ఈ శాసనం తాత్కాలిక స్వభావం కలది. ఇది 1974 మార్చితో రద్దు అవుతుంది. అయినప్పటికీ 1969 లో ఈ చట్టాన్ని సుప్రీంకోర్టు కొట్టి వేశాక . . అప్పటి నుంచి తెలంగాణా ప్రజలకు ప్రభుత్వ సర్వీసులలో ప్రాతినిధ్యానికై తగిన చర్యలు కనుగొనే సమస్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి వచ్చింది.

ఇలా వుండగా, సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పువల్ల కొత్త పరిస్థితి ఉత్పన్నమైంది. లోగడ నిర్ణయించుకున్నలక్ష్యాలు అమలు కావడానికి మరికొన్ని చర్యలు తీసుకోవలసిన అవసరం ఇప్పుడు ఏర్పడింది.

రాష్ట్ర ప్రభుత్వసర్వీసులలో కొన్ని పదవులకు మాత్రమే ముల్కీ నిబంధనలు వర్తిస్తాయన్న విషయం అందరికీ తెలిసినదే. అఖిల భారత సర్వీసులకు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలలోని ఉద్యోగాలకు, చెందిన ప్రభుత్వ రంగం సంస్థలలోని ఉద్యోగాలకు ముల్కీ నిబంధనలు వర్తించవు.

1. తెలంగాణా ప్రాంతంలో నాన్‌గెజిటెడ్ ఉద్యోగాలకు, తహసీల్దారు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, జూనియర్ ఇంజనీర్ల పదవులకు ముల్కీ నిబంధనలు వర్తిస్తాయి.

సచివాలయం, వివిధ శాఖాధిపతుల కార్యాలయాలు, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఇతర ఉమ్మడి సంస్థలలో నాన్‌గెజిటెడ్ ఉద్యోగాలలో నేరుగా నియమించడంలో ప్రతి మూడింటిలోను రెండవ ఉద్యోగానికి ముల్కీ వర్తింపచేయబడుతుంది.

2. ఈ రక్షణలు తెలంగాణా ప్రాంతంలో 1980 డిసెంబరు నెలాఖరువరకు అమలులో వుంటాయి. జంటనగరాలలో 1977 డిసెంబరు నెలాఖరు వరకు ఇవి అమలులో వుంటాయి. రాష్ట్ర రాజధాని జంటనగరాలలో వున్నందున ఈ తేదీ చూపబడింది.

3. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లకు తగిన అవకాశాలు కలిగించేందుకు వీలుగా ప్రథమ లేదా ద్వితీయ గెజిటెడ్ స్థాయి వరకు వివిధ సర్వీసుల కేడర్ల ప్రాంతీయం చేయబడినవి.

అఖిలభారత సర్వీసులకు ఈ పద్ధతి వర్తించదు.

4. జంటనగరాలలో తెలంగాణా విద్యార్థులకు ప్రస్తుతం అభిస్తున్న సాంకేతిక, వృత్తి విద్యలతో సహా విద్యా సౌకర్యాలకు ఎలాంటి హాని కలిగించబడలేదు. ఈ సౌకర్యాలు తగిన విధంగా విస్తృతం చేయబడుతవి. ఈ అదనపు సౌకర్యాలు మాత్రం నివాస ప్రాతిపదికపై గల నిషేధాలకు లోబడి వుండవు.

5. హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలకు ఉమ్మడి పోలీసు బలగం వుంటుంది. దీనికి సంబంధించిన వివరాలు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతించి రూపొందించబడతాయి.

పైన తెలిపిన నిర్ణయాల అమలుకు అవసరమైన శాసనం త్వరలోనే ఈ సభలో ప్రతిపాదించబడుతుంది. ఈ ఏర్పాట్లు సక్రమంగా అమలు కావడానికై కేంద్ర ప్రభుత్వం తగు యంత్రాంగాన్ని రూపొందిస్తుంది.

పై సౌకర్యాలు అవసరాలను, విద్య, ప్రభుత్వోద్యోగాల విషయంలో ఉభయ ప్రాంతాల ప్రజల న్యాయమైన ప్రయోజనాలను, ఈ సభలో ఇచ్చిన హామీలను దృష్టిలో పెట్టుకుని పైన పేర్కొన్న నిర్ణయాలు తీసుకొనబడినవి. ఈ నిర్ణయాలకు రాష్ట్రంలో సాధారణమోదం లభించగలదని, సదవగాహన సహకారం, సర్దుబాటు భావాలతో ఇవి అమలు కాగలవని ప్రభుత్వం ఆశిస్తున్నది.

ఈ నిర్ణయాల అమలుకు తోడ్పడాలని పార్లమెంటు సభ్యులందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

—ంఃం—

బస్సులు రద్దు

విజయవాడ, నవంబర్ 27: నేటి మధ్యాహ్నం 2 గంటల నుంచి విజయవాడ ఆర్. టి. సి. డిపోనుంచి బయలుదేరే బస్సులన్నీ తాత్కాలికంగా రద్దు అయినట్లు తెలిసింది. గుంటూరు నుంచి బస్సులు బ్యారేజీ అవతలి నుంచి తిరిగి వెళ్లిపోతున్నట్లు తెలిసింది.

—ంఃం—

రైళ్లలో 2వ తరగతి రద్దు

న్యూఢిల్లీ, నవంబర్ 27: రైళ్లలో రెండవ తరగతిని వెంటనే రద్దు చేసి, ఆ పెట్టెలను మూడవ తరగతి బోగీలుగా మార్చాలని రైల్వే శాఖ నిర్ణయించింది.

రైల్వేల శాఖ ఉపమంత్రి శ్రీ మహమ్మద్ షఫీకృష్ణ నేడు రాజ్యసభలో శ్రీ దయాభాయ్ పటేల్ ప్రశ్నకు సమాధానంగా పై విషయం ప్రకటించారు.

ఈ చర్య వల్ల మూడవ తరగతి ప్రయాణికులకు మరింతగా మనతి అభించగలదని శ్రీ కృష్ణ చెప్పారు.

"ఆంధ్ర ప్రాంతానికి తీరని అన్యాయం"

—డాక్టర్ టి. వి. ఎస్. వ్యాఖ్య

విజయవాడ, నవంబర్ 27: "ఆంధ్ర ప్రాంతానికి తీరని అన్యాయం జరిగింది" అని మాజీ శాసనసభ్యుడు, ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు నేడు ప్రధాని ప్రకటనపై వ్యాఖ్యానించారు.

ఆయన ఇలా అన్నారు: 1956 పెద్ద మనుషుల ఒప్పందంలో ఆంధ్ర— తెలంగాణా ప్రాంత నాయకులకు ఎంతటి భాగస్వామ్యం ఉన్నదో, కేంద్రప్రభుత్వానికి కూడా అంతే భాగస్వామ్యం ఉన్నది. ఇలాంటి ఒప్పందం అంశాలను ఉల్లంఘించే అధికారం ప్రధాన మంత్రికేగాని, పార్లమెంటుకుగాని లేదు. అందుచేత ప్రధాని నిర్ణయం నైతికంగా, న్యాయరీత్యా సరి అయినదికాదు. ఇది మెనం మీదనుంచి నిప్పులో దూకినట్లుగాఉన్నది. దీని వల్ల సమైక్యతావాదులు కూడా వేర్పాటువాదులతో చేతులు కలుపడానికి ఇది దారి తీస్తుంది".

శ్రీ రోశయ్య వివరణ

తెనాలి, నవంబరు 27: కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని శ్రద్ధగా పరిశీలించవలసి ఉందని శాసనమండలి సభ్యుడు శ్రీ కె. రోశయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముల్కీ నిబంధనలపై కేంద్ర నిర్ణయం మంచి చెడులను పరిశీలించడానికి మన మంత్రులు, శాసనసభ్యులు వెంటనే విజయవాడలో సమావేశం కావాలని ఆయన కోరారు. ప్రజలు ప్రశాంతంగా వ్యవహరించవలసినదిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

విజయవాడ లాయర్ల తిరస్కృతి

విజయవాడ,నవంబరు 27: ప్రధాన మంత్రి ప్రకటించిన పంచమాత్ర పథకం ఎంతమాత్రం అంగీకారయోగ్యంకాదని, అన్ని స్థాయిలలో ఆంధ్రమంత్రులు వీటిని తిరస్కరించాలని కోరుతూ బెజవాడ న్యాయవాదుల సంఘం నేడు ఏకగ్రీవంగా తీర్మానించింది.

సచివాలయ ఆంధ్ర ఉద్యోగుల వాకౌట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 27: రాష్ట్ర సచివాలయంలో పనిచేస్తున్న 1500 మంది ఆంధ్ర ఉద్యోగులు నేటి సాయంత్రం 4 గంటలకు తమ తమ కార్యాలయాల నుండి ప్రధాని ప్రకటించిన పంచమాత్ర ప్రణాళికకు నిరసనగా వాకౌట్ చేశారు.

ఆంధ్ర ఉద్యోగులపై రుద్దుతున్న విప్రకృత కొనసాగించడమే ఈ పథకం అని వేరు ఏమీలేదని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ప్రణాళిక ఆంధ్ర ఉద్యోగుల ప్రయోజనాలను అపాయమునకు గురి చేయడమే గాక ఆంధ్ర తెలంగాణా ఉద్యోగుల మధ్య గల సౌహార్దతను పెంపు చేస్తున్నదని ఆంధ్ర ప్రదేశ్ ఉద్యోగుల సచివాలయ సంఘ కార్యదర్శి శ్రీ వి. శ్రీరాములు పేర్కొన్నారు.

ముల్కీ నిబంధనల కొనసాగించడం ద్వారా దేశానికి అర్ధశతాబ్దం వెనుకకు ప్రధాని తీసుకు వెడుతున్నారు.

పరిష్కారానికి పథకం రూపొందించే సందర్భంలో తెలంగాణా ప్రజల ప్రయోజనాలనే ప్రధాని ముఖ్యంగా దృష్టిలో ఉంచుకున్నారని అయన విమర్శించారు. రాజధాని నగరం ఆంధ్రులది కాదన్న ధోరణి గోచరిస్తున్నది.

అందువల్ల ప్రణాళిక న్యాయమైనది కాదని, వివక్షతతో కూడినదని, తెలంగాణా ఉద్యోగుల ప్రయోజనాలను పెంపొందించేదిగా ఉన్నదని ఆంధ్ర ఉద్యోగులు త్రోసి పుచ్చుతున్నారన్నారు. పోరాటం సాగించడం మినహా ఆంధ్ర ఉద్యోగులకు గత్యంతరం లేదన్నారు. భవిష్యత్ కార్యక్రమం త్వరలో రూపొందిస్తామన్నారు.

ప్రధాని ప్రకటించిన పథకాన్ని తెలంగాణా ఎన్. జి. వో.ల సంఘం వారు కూడా పూర్తిగా ఖండించారు.

సుప్రీంకోర్టు తీర్పును అమలు పరచడంలో ప్రభుత్వం విఫలమైందని సంఘం కార్యదర్శి శ్రీ ఎం. ఏ. హాదీద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తమ సమస్యలు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంలోనే పరిష్కారం కాగలవన్న తీర్మానాన్ని పునరుద్ఘాటించడం మినహా సచివాలయం తెలంగాణా ఉద్యోగులకు వేరుమార్గం లేదన్నారు. తెలంగాణా ఉద్యోగులు సమిష్టిగా తమ కోర్కెల కోసం పోరాడగలరన్నారు.

—ంఃం—

రేపల్లెలో

రేపల్లె, నవంబరు 27: ప్రివెంటివ్ డిటెంక్షన్ చట్టం క్రింద నేడు ఇక్కడ తెల్లవారుజామున 5 గురు విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు.

పట్టణంలో 144 వ సెక్షను అమలులో ఉంది. కేంద్ర రిజర్వుపోలీసు, సైన్యం పట్టణ వీధుల్లో కవాతులు జరిపారు.

ప్రధాని ప్రకటనపై వ్యాఖ్యకు ప్రతిపక్ష నాయకుల వైముఖ్యం

న్యూఢిల్లీ, నవంబరు 27: నేటిఉదయం ప్రధాని ఏర్పాటు చేసిన సమావేశంలోపాల్గొన్న ప్రతిపక్ష నాయకులలో ఎవ్వరూ పంచ మాత్ర పథకంపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

ఈ పథకాన్ని పరిశీలించడానికి తమ తమ పార్టీలను సంప్రదించడానికి కొంత వ్యవధి కావాలని కొందరు చెప్పగా, పలు అంశాలపై తాము వివరణలను కోరుతున్నట్లు మరి కొందరు చెప్పారు.

ముల్కీ సమస్య పరిష్కారాన్ని లాపాం దించటంలో ప్రజల పాత్ర పరిధిని ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ ఒక ప్రశ్నకు జవాబిస్తూ, ఆంధ్రప్రదేశ్ మంత్రులు యీ పథకానికి మొత్తం మీద అంగీకరించారని చెప్పినట్లు తెలుస్తున్నది.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల వారి వాదనల దృష్ట్యా యిది సమంజసమైనదే రాజీ సూత్రమని, దీనిని అమలు చేయడానికి తగిన వాతావరణాన్ని సృష్టించవలసిందని శ్రీ చవాన్, సమావేశానికి హాజరయిన తదితర మంత్రులు ప్రతిపక్ష నాయకులను కోరారు.

ప్రధానమంత్రిని కలుసుకున్న ప్రతిపక్ష నాయకులకు కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని ఎరుకపరిచారు. ఈ సమస్యపై పార్లమెంటులో ప్రభుత్వం ప్రకటన చేయవచ్చునని తెలుస్తున్నది.

మహావీర్‌త్యాగి (సం. కాం.) దయ్యాభాయ్ పటేల్ (స్వ) యూ కొంయలు ప్రతిపక్ష నాయకులు కేంద్ర నిర్ణయాన్ని విశదీకరించి వివరించారని. ఒకటిరెండు ప్రభుత్వం ఆలోచించి పోయిందని స్పష్టంగా చెప్పారని త

గంటల పంచాంగం

శ్రీ పరీధావినామ, కార్తీక బహుళ అష్టమి 1972 నవంబరు 28 మంగళవారం బహుళ అష్టమి వ. 11–27, పూర్వఫల్గుణి రా. 2–44, వర్జ్యం ప.9–55 ల 11–36కు.

నవంబరు 29 బుధవారం బహుళ నవమి వ. 12–22, ఉత్తరఫల్గుణి తె. 4–33, వర్జ్యం వ. 10–29ల 12–12కు.

శివశంకర శంభువపాద
పత్రికాధిపతి
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒకటి లేదంటే నొకటి రేపించి
నరవర యత్నపీయమగు తన నువలుబడకను రా
నొరుకుడు వని నేరుచునుకి
నరాయణుడు నరమ ధర్మనరతులు కెల్పన్
(మహాభారతము)

శ్రీ పరీధావినామం, కార్తీక బహుళ అష్టమి
మంగళవారం

అసుమాసం

భారతదేశంలో ఎన్నోచోట్ల అలజడులు చెలరేగుతూ ఉన్నాయి. అస్సాము, తమిళనాడు, పంజాబు, ఉత్తరప్రదేశ్‌లలో ఇంతకిముందే స్థిర పడిన సంఘటనలు ఏర్పడి కొంత వరకూ చల్లారాయి. వీటిని అణచేందుకు అధికార వర్గాలవారు పోలీసు శక్తిని వాడటానికి సందేహించలేదు. ప్రజల శ్రేయస్సు అభివృద్ధికోసం సృష్టించబడిన పరిపాలనా యంత్రాన్ని కొన్ని సందర్భాలలో వారిమీద తీవ్ర పరుష చర్యలు తీసుకొనడానికి ఉపయోగిస్తున్నారు. రాజకీయ నాయకులు తమ ప్రజల భావాలని సరిగ్గా అర్థం చేసుకొనకుండా తమలో తాము సర్దుబాట్లుచేసి ఊరుకొందామను కున్నప్పుడే అలజడి, ఆందోళన చెలరేగుతాయి. అని చెలరేగినప్పుడు కొందరు అవకాశవాదులు అసత్య ప్రచారం ద్వారా ఒక ప్రజోద్యమాన్ని దుర్వినియోగం చేసుకొనటానికి ప్రయత్నించవచ్చు. అసత్య ప్రచారంవల్ల ఆవేశాలు అధికం అవుతాయికాని చల్లారవు. కొంతకాలంకింద జేసిన తెలంగాణా ఉద్యమం చరిత్ర దీనికి నిదర్శనం. ఆ ఉద్యమంవల్ల ఏర్పడిన కొన్ని సమస్యల పరిష్కారం చేస్తున్న నెపంతో రాజకీయ నాయకులు ఆంధ్రప్రదేశ్‌లో ఒకప్రాంతం ప్రజల ప్రాథమిక హక్కులు కొన్నిటికి భంగం కలిగించే ఏర్పాట్లు చేశారు. ఇటీవల సుప్రీం కోర్టువారు ఇచ్చిన తీర్పు ఆంధ్రప్రదేశ్‌లో ఒక ప్రాంతంవారికి వారి రాష్ట్రంలోనే రాజ్యాంగం ప్రకారం వారికి ఉండవలసిన ప్రాథమిక హక్కులు లేకుండా చేస్తున్నది. కొందరు రాజకీయ నాయకులు చేసుకున్న వప్పందాల వల్ల ఇప్పటికే కొంత నష్టపోయిన ఈ ప్రాంతంవారిలో భయాందోళనలు కలిగాయి. కొందరు రాష్ట్ర నాయకులు, కేంద్ర నాయకులు అనరాదనిన్నూ వద్దిన ధోరణులు ఈ భయాందోళనలని తగ్గించే బదులు అధికం చేశాయి. ప్రజల అసంతృప్తి, భయం ఒక వెల్లువలాయి పొంగాయి. ఇది ఎవరి అసత్య ప్రచారంవల్ల పొంగినది కాదని గుర్తించటం అవసరం. దానిని గుర్తించకుండా కేంద్రం నుంచి పరిశీలకులు తమ పక్షపాతాన్ని వెలిబుచ్చే ఆరోపణలు కొన్ని చెయ్యటం విచారకరం. ఆంధ్ర ప్రాంతం ప్రజలకి న్యాయం చేకూర్చే ఏర్పాట్లని కేంద్ర నాయకులు చెయ్యకపోవటమే నన్న అనుమానం పూర్తిగా నిరాధారం కాకపోవచ్చు అనిపిస్తుంది.

ఆంధ్ర, తెలంగాణాలు విడిపోవాలి

ఇరవై మిద్దె నిరాకర్షణగారి ఉత్తరానికి సమాధానం. హైదరాబాదు ఆంధ్రరాష్ట్రం 1953 వరకు అవతరించలేదు. అయితే ఆ కాలంలో ఆంధ్ర సంస్కృతిని వర్ధిల్ల జేయాలి, అందుకొరకై తెలుగు ప్రాంతాలన్నీ విశాలాంధ్రగా ఏర్పడాలి అన్న ఆకాంక్ష ఆంధ్రప్రాంతంలో ప్రబలంగా వుండేది. ఆవేశంలో ఎన్నో ప్రత్యేక హక్కులను తెలంగాణా వారి కివ్వడానికి ఆంధ్ర నాయకులు ఒప్పుకున్నారు. నైజాము పరిపాలనలో అణగద్రొక్కబడి, రజాకార్ బాధలకు లోనైన వారంటే ఎంతో సానుభూతి, స్నేహభావం వుండేది.

అయితే నైజాము పరిపాలనలో ఒక్క హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలు తప్ప మిగిలా అన్ని ప్రాంతాలూ పూర్తిగా నిర్నిర్మూలం తరుబడ్డాయి. తెలంగాణాలో వున్న కొద్ది మంది విద్యావంతులు ఆ జిల్లాపట్టణాలలో తప్ప మిగిలా తెలంగాణ ప్రాంతాలలో పనిజేయుటానికి ఇష్టపడేవారు కాదు. అనగా 1956 కు పూర్వం గూడ ఆంధ్ర ప్రదేశ్ విద్యావంతులు ఆవాటి హైదరాబాదు ప్రభుత్వం ఎన్నో వందలమంది తెలంగాణేతరులను నియమించింది. అందుకు కారణం తెలంగాణాలో విద్యావంతుల సంఖ్య లక్కువవటమే. అందువలననే ఆంధ్ర ప్రాంతం నుండి ఎన్నో వేలమంది తెలుగువారు తెలంగాణా గ్రామాలలో, తాలూకా పట్టణాలలో, జిల్లా పట్టణాలలో నియమించబడ్డారు. వారి కనీవిన్నలనే తెలంగాణా ఎంతో అభివృద్ధిని సాధించింది.

అయితే అక్రమాలు జరగలేదు అని నేనను. అంధగాంధితనం, అక్రమాలు మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నత్య సదిపోనేళ్ళుగా ప్రబలాయి. అంధగాంధితనంలో పండిపోయినవారు అనాటి సుందరీ ఈనాటి వరకు అధికారంలో సాగుతున్నారు. వారివలన మొత్తం రాష్ట్రం అంతా నష్టపోయింది. ఒక్క తెలంగాణా ప్రాంతం మాత్రమేగాదు. అనలు నల్ల ధనవంతుల 'నల్ల అర్థికవ్యవస్థ' మన దేశాన్నే ఈనాడు పరిపాలిస్తున్నది. ఈ అక్రమాన్ని ఆంధ్రుల నెత్తిన రుద్దడం అన్యాయం.

ఆనాడు దాదాపు పాడుబట్టబడ్డ భూములు ఈనాడు వ్యవసాయాలలోకొస్తే దుంపే అందుకు కారణం ఆక్కడకు 1956 కు పూర్వం పలువురైన ఆంధ్రప్రాంతపు రైతులు. అనగా 1956 కు పూర్వం ఎన్నో లక్షలమంది ఆంధ్రులు అతి పరుగతో భూములను కొని అక్కడ స్థిరపడ్డారు. ఎవరూ అడ్డుచెప్పలేదు. రక్షణలంటూ వచ్చింది 'ఆంధ్రప్రదేశ్' ఏర్పడిన తర్వాతనే. ఆనాడు అలా స్థిరపడిన ముల్కీ హక్కులను రద్దుపరిచిన వారు ఈనాడు అందరికన్నా ముందు ముల్కీ హక్కులను అనులు పరిచారీ అంటున్నారు. మరి తీవ్రంగా ముల్కీ హక్కుల సేర ఆంధ్రులను వెళ్ళగొట్టాలనే వారు తనవిధంగా ముల్కీ హక్కులను రద్దుపరిచిన వారినా అయివున్నారు లేదా పూర్తిగా తెలుగువారు గాకుండా ఏ ఉత్తర హిందూస్థానానికైనా చెందినవారో అయివున్నారు.

సుప్రీముకోర్టు వారిచ్చిన తీర్పు, మన సమస్య పరిష్కరించేస్తా ఇంకా ఎన్నో సమస్యలకి జవాబులేకుండా లేదింది. ముల్కీ హక్కుల పరిధిపేరు సంవత్సరాల పాటు తెలంగాణ ప్రాంతంలో నివసించిన వారికిమ్మన్నది. అయితే దీన్నిలోగాని మరే ఇతర రాష్ట్రంలో గాని ఉద్యోగ రీత్యా గత 20 సంవత్సరాలుగా నివసించిన తెలంగాణా వారికి ముల్కీహక్కు వుట్టదా? వారి పిల్లలు అనులు తెలంగాణా ప్రాంతం బయట జనించి ఆ ప్రాంతంలోనే పెరిగి పుట్టినవారయితే వారికి ముల్కీ హక్కు వుండదా? ఈ సూత్రప్రకారం ఈనాడు హైదరాబాదులో స్థిరపడ్డ మన మాజీమంత్రి కాసిపేట్ ఎమ్మెల్యే కటారి రామరావు గారికి (తెలంగాణా వారైనా) ముల్కీహక్కు లేదు. వారి పిల్లలకు అంతకన్నా ఆ హక్కులేదు. ఎందువల్లనంటే, ఎమ్మెల్యే కటారిగారు వారి సర్వీసులో ప్రమంచం అంతా తిరిగారు. వారు తెలంగాణాకు చెందిన వ్యక్తి. అలాకాదు, మరి తెలంగాణాకు చెంది వుండి ఈనాడు ఏ ప్రాంతంలో నివసిస్తున్నా, వారికి ముల్కీ హక్కు వున్నదీ అంటే—రాదాపు ఆంధ్ర ప్రాంతం వారందరికీ ఈ ముల్కీ హక్కు వస్తుంది. ఎందువల్లనంటే — ఆంధ్రలో ఈనాడు చాలమంది తెలంగాణాలో పుట్టాయి పరుగుతున్నారు. ఆ

పోలీసు కాల్పులలో నిండుప్రాణాలు బలి: వివిధ ప్రాంతాల ప్రజల సంతాపం

తణుకులో సంతాపం

తణుకు, నవంబరు 27 : 21వ తేదీ ఆంధ్రప్రదేశ్ బంద్ సందర్భంలో కాల్పులకు గురయిన ఆంధ్ర అమర వీరులకు సంతాప సూచకంగా తణుకు న్యాయవాదుల సంఘం ఎస్. జి. ఒ.ల సంఘం, విద్యార్థి సంఘం, ప్లీడరు గుమాస్తాల సంఘం, పంచాయితీరాజ్య సంఘం వారు నల్లబ్యాడ్జీలు ధరించి మౌనంగా పెద్ద వూరేగింపు జరిపారు. న్యాయవాదుల సంఘం ఆధ్వర్యమున సంఘాధ్యక్షులు శ్రీ శ్లిష్టాసుబ్రహ్మణ్యం అధ్యక్షతను ముల్కీ రూల్సును తక్షణం రద్దు చెయ్యాలనీ హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలను కేంద్రపాలిత ప్రాంతంగా చెయ్యాలనీ, షరతులేనిఆంధ్ర ప్రదేశ్‌గాని లేదా ప్రత్యేకాంధ్రగాని వెంటనే ప్రకటించాలని ప్రముఖ న్యాయవాదులు శ్రీయుతులు నారణాశి విశ్వేశ్వరరావు, బి. ఎస్. ఆర్. ఆంజనేయులు, ఆచంట రామకృష్ణారావు, చిర్రాపూరి రామస్వామిశర్మ, మంత్రిప్రగడ సత్యనారాయణ, లంక ప్రకాశరావు పూర్ణప్రముఖులు ఇట్రాలపల్లి సుబ్బారావు, వి. వి. యస్. శర్మ, రాచర్ల కృష్ణమూర్తి, మల్లిన శేషగిరిరావు, విద్యార్థి నాయకులు శ్రీ ఎ. వి. వి. సత్యనారాయణ, యువజన నాయకుడు శ్రీ చిట్టూరి శ్రీరాములు, ఎస్. జి.వో. నాయకులు శ్రీ సత్తిరాజసోమేశ్వరరావు, విద్యార్థి శ్రీకుమార్ ప్రభృతులు ప్రసంగించారు.

ఆకివీడులో సంతాప సభ

ఆకివీడు, నవంబరు 27 : ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా సమ్మె చేయుచున్న విద్యార్థులను అమానుషంగా బలిగొన్నందుకు నిరసనగా ఎస్. జి. వో.లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామమంతా నల్లజండాలు, బాడ్జీలు ధరించి వూరేగింపు జరిపారు. సమితి ప్రాంతములోని ఎస్. జి. వో.లు ఉపాధ్యాయులు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. శ్రీ సొట్టి శ్రీరాములు నిడదవోలు వద్ద జరిగిన బహిరంగ సభకు భీమవరం తాలూకా ఎస్. జి. వో.ల సంఘంకార్యదర్శి శ్రీ ఫిలిప్‌సన్ అధ్యక్షత వహించారు. పోలీసు కాల్పులలో బలి అయిన వారి ఆత్మశాంతికి 2 నిముషాల మౌనం పాటించారు. ఈ సందర్భంలో రిలే నిరాహారదీక్షలు జరుపుతున్న విద్యార్థులను సమితి మేనేజరు శ్రీ కె. మోహనరావు పుష్పగుచ్ఛాలను చేశారు

మంగళగిరిలో సంతాపం

మంగళగిరి, నవంబరు 27 : ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా ఆంధ్రప్రాంతంలో ఆందోళన జరుపుతున్న సందర్భంగా పోలీసు కాల్పులలో మరణించిన వారి పట్ల శ్రీ గోరి నిరాంజనేయులు, శ్రీ చక్రాల తిరుపతిరావులు తమ సంతాపం వ్యక్తపరచారు. మృత వీరుల కుటుంబాలకు నష్ట పరిహారం వెల్లించాలన్నారు. న్యాయ విచారణ జరిపించి బాధ్యులయిన వారిని శిక్షించాలన్నారు.

నున్నలో సంతాపం

విజయవాడ, నవంబరు 27 : విజయవాడ తాలూకా నున్న గ్రామంలో సంతాప సభ జరిగింది. పోలీసు కాల్పులలో మరణించిన వారి పట్ల సంతాపాన్ని వ్యక్త పరుస్తూ తీర్మానంచేశారు. సభకు శ్రీ జి. మల్లారెడ్డి అధ్యక్షత వహించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం కలుగ చేసుకోవాలనికోరారు.

చీరాలలో సంతాపం

చీరాల, నవంబరు 27 : ఒంగోలు, తెనాలి, ఆదోని పోలీసు కాల్పులలో మరణించిన వారిపట్ల విచారం వ్యక్త పరుస్తూ వి. ఆర్. ఎస్., వై. ఆర్. ఎస్. కళాశాల టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది, యాజమాన్యంవారు విచారం వ్యక్తపరచారు. మృత వీరుల కుటుంబాలకు తమ సానుభూతిని వ్యక్త పరచారు.

ఉపతాధికార న్యాయవిచారణ జరిపించాలని మరణించిన వారి కుటుంబాలకు అవసరమైన నష్ట పరిహారం యివ్వాలని అన్నారు.

గుంటూరు ప్లీడరు గుమాస్తాల శ్రద్ధాంజలి

గుంటూరు, నవంబరు 27 : పోలీసు కాల్పులలో మృతి చెందిన వారి పట్ల సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబాల వారికి తమ సానుభూతిని తెలియ జేస్తూ, గుంటూరు ప్లీడరు గుమాస్తాల సంఘం వారు తీర్మానం చేశారు.

హైకోర్టు జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలన్నారు. పోలీసుల చర్యకు నిరసనగా 27వ తేదీ వరకు కోర్టులకు హాజరుకారాదని తీర్మానించారు.

పెద్దాపురంలోసంతాపం

పెద్దాపురం, నవంబరు 27: ఇక్కడ మృతవీరుల సంస్మరణ దినం జరిగింది. పెద్ద వూరేగింపు జరిగింది. సభకు శ్రీ చిలకమర్రి లక్ష్మీనరసింహారావు అధ్యక్షత వహించారు.

ప్రత్యేక ఆంధ్ర ఒక్కటే పరిష్కారమార్గమని శ్రీ చవిటి కృష్ణారావు చెప్పారు.

నిర్ణయం వచ్చే వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సన్నులు చెల్లించవద్దని శ్రీ ఎన్. శేషగిరిరావు విజ్ఞప్తి చేశారు.

గుంటూరు — విజయవాడల మధ్యకు రాజధానిని తరలించాలని శ్రీ డి. సి. వెంకటశాస్త్రి అన్నారు.

శ్రీయుతులు ముప్పనరామారావు(వైర్మన్) బుగ్గనరపు వెంకటరావు, చావలి వెంకటరావు జె. వి. రమణయ్య, డి. సాంబశివరావు, ఎస్. రామజోగిరాజు, బి. వి. సుబ్బారావు, తటవర్తి వీరాసుందరరావు ప్రభృతులు ప్రసంగించారు.

కాకినాడ ఆసుపత్రి వైద్యుల సంతాపం

కాకినాడ, నవంబరు 27 : రంగరాయ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారులు జనరల్ ఆసుపత్రి హౌరిం సెండెంట్ డా. సి. వి. రమణి అధ్యక్షతన సమావేశమైనారు. ముల్కీ ఆందోళన సందర్భంగా మరణించిన వారిపట్ల సంతాప సూచకంగా రెండు నిమిషాల మౌనం పాటించారు.

ప్రిన్సిపాల్ డా. డి. సుందర శివరావు డా. టి. శ్రీనివాస్ డా. వి. సాంబశివరావులు ప్రసంగించారు. ముల్కీ నిబంధనలను రద్దు పరచరాదని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. మృతవీరుల కుటుంబాలకు తమ సానుభూతిని వ్యక్త పరచారు. నిరవధిక నిరాహారదీక్ష సాగిస్తున్న విద్యార్థులను ఆ దీక్ష విరమించవలసిందిగా కోరారు.

కాకినాడలో శాంతియుత పరిస్థితులు ఉన్నందుకు శాసన మండలి సభ్యురాలు శ్రీమతి పై. సావిత్రిదేవి విద్యార్థులను అభినందించారు. రిలే నిరాహారదీక్షలు సాగిస్తున్నవారిని పరామర్శించారు.

1974 వరకు తెలంగాణా వారికి మన పెద్దల ఒప్పందం నవనరించి కొనసాగాలన్న అభిప్రాయాన్ని వ్యక్త పరచారు.

వెన్వెంటనే సమన్యకు పరిష్కారం కుదర్చవలసిందిగా ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ఆందోళన సందర్భంగా ఉభయ ప్రాంతాలలో మరణించిన వారి కుటుంబాలకు తమ సానుభూతిని వ్యక్త పరచారు.

ఒంగోలులో పోలీసుల అమానుషచర్య: ఆంధ్ర ప్రజా పరిషత్ నిరసన

విజయవాడ, నవంబరు 27 : ఒంగోలులో జరిగిన పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరిపించాలని ఆంధ్ర ప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ గాతులచెన్నప్ప, (ఎం. ఎల్. సి) కార్యవర్గ సభ్యులైన శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు (ఎం. ఎల్. సి) శ్రీ నాగిచేని వెంకయ్య, శ్రీ వేదాల్ల వెంకటేశ్వర్లు నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వీరు నిన్న ఒంగోలు వెళ్లి పోలీసు కాల్పులకు సంబంధించిన సమాచారం తెలుసుకున్నారు.

ఒంగోలులో ఉదయం 10—30గంటల నుండి, సాయంత్రం 4—00 గంటల వరకు పోలీసులు కాల్పులు జరిపారనీ, పోలీసులు అమానుషంగా, పైశాచికంగా ప్రవర్తించారు. ప్రశాంతంగా ప్రదర్శకులు జరుపుతున్నవారిపై పోలీసులు లాఠీచార్జీ చేయటం, బాష్పవాయువు ప్రయోగించటం వలన పరిస్థితి ఉద్రిక్తంగా తయారు అయినట్లు తెలిసింది.

సి. ఆర్. పి. దళాలు హెచ్చాట్లలో ప్రవేశించి సామానులను ధ్వంసం చేసి, నిద్రపోతున్న వారిని కొట్టినట్లు కూడా తెలిసిందని వారు తమ ప్రకటనలో అన్నారు.

14 మందిని కస్టడీలోకి తీసుకున్నట్లు పోలీసు సూపరింటెండెంట్ తెలియ జేశారని యూనాయకులు పేర్కొన్నారు.

కాల్పులలో మరణించిన వారి కుటుంబాలకు, గాయపడిన వారికి నష్ట పరిహారం చెల్లించాలని వీరు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పసుపులేటి కృష్ణమూర్తి విజ్ఞప్తి

తెనాలి, నవంబరు 27 : తెనాలిలో పోలీసు కాల్పులకు బాధ్యులైన అధికారులపై తగు చర్య తీసుకోవాలనీ, కాల్పులపై విచారణ జరిపించాలనీ గుంటూరు జిల్లా సంస్థాకాంగ్రెసు కన్వీనరు శ్రీ పసుపులేటి కృష్ణమూర్తి ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. (స్వ. వి)

ఉయ్యూరు

ఉయ్యూరు, నవంబరు 27 : ఉయ్యూరు సమితి ప్రాంతంలో 21 న బంద్ జరిగింది. రిక్షాలు తిరుగలేదు. బ్యాంకులు, సహకార బ్యాంకులు పనిచేయలేదు. కె. సి. పి. కంపెనీ కార్మికులకు సెలవు యిచ్చింది. వూరేగింపులు జరిపారు.

శ్రీ కాకాని రామమోహనరావు అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ కె. రంగారావు, పడ్డి కృష్ణారావు, కె. సుధాకర్ నిన్న శ్రీ మీర్జాపట్నం కలిసికొని, తెలలిలో పోలీసులు చేసిన అకృత్యాల జాబితాను అందజేశారు. ఈ కాల్పులపై న్యాయవిచారణ జరుపాలని కోరారు. (స్వ. వి)

తెనాలిలో కాల్పులపై న్యాయవిచారణ:మీర్జాకు ప్రముఖుల విజ్ఞప్తి

తెనాలి, నవంబరు 27 : తెనాలిలో ఈ నెల 21న పోలీసులు జరిపిన కాల్పులపై వెంటనే న్యాయ విచారణ జరుపాలని కోరుతూ దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ మీర్జాకు పార్లమెంటు సభ్యుడు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు, శాసన సభ్యులు శ్రీ కె. లోకయ్య, శ్రీమతి డి. ఇందిర నిన్న గుంటూరులో వినతి పత్రం సమర్పించారు. పోలీసులు అమానుషంగా ప్రవర్తించారనీ, ఉదయం 11 నుంచి సాయంకాలం 6 గంటలవరకు కాల్పులు సాగించారనీ ఇలాంటి సంఘటన దేశచరిత్రలో ఎప్పుడూ జరగలేదనీ పేర్కొన్నారు.

ఈ విజ్ఞప్తి పత్రం కాపీలను రాష్ట్ర హోం మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు దేశీయాంగశాఖ కార్యదర్శి శ్రీ గోవిందనారాయన్‌లను ఇచ్చారు.

ఆంధ్ర ఉద్యోగుల సంతాపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 27 : సచివాలయంలో ఆంధ్ర ఉద్యోగులు సమావేశమై విన్న పోలీసు కాల్పులలో మరణించిన వారి ఆత్మశాంతికి రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.

ముఖ్యశాఖలలోను,యితరశాఖ కార్యాలయాలలో కూడా పనిపోయిన వారి మృతికి సంతాప సూచకంగా మౌనంగా ప్రార న చేశారు.

ప్రత్యేక ఆంధ్రకు తాడేపల్లిగూడెం న్యాయవాదుల విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, నవంబరు 27 : తాడేపల్లిగూడెం న్యాయవాదుల సంఘంవారు, ముల్కీ వ్యతిరేక ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమర వీరులకు సంతాప సూచకంగా, వారి ఉద్యోగ విధులను వీడి, కోర్టు ఉద్యోగులతో సహా పట్టణంలోవూరేగింపు జరిపారు. ముల్కీ రూల్సు రద్దుకు తీర్మానించి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోరుతూ తీర్మానించారు.

పోలీసుల పై విద్యార్థుల ఫిర్యాదు

తెనాలి విద్యార్థులు శ్రీడి. చంద్రమౌళి వి. జనహర్, టి. విజయభాస్కర్, ఆర్. రాజు ఒంగోలు, కావలి, ఆదోని మొదలైన చోట్ల జరిగిన పోలీసు కాల్పులలో మరణించిన దేశభక్తులందరి మృతికి నా ప్రగాఢ సంతాపమును తెలియజేయుచున్నాను.వారివారి కుటుంబాలకు నా సానుభూతిని తెలుపుచున్నాను. ఈ సంఘటనలపై సరి అయిన న్యాయ విచారణ జరిపించారని విజ్ఞప్తి చేస్తున్నాను. రెండు, మూడు రోజులలో ప్రధాని ప్రకటించే నిర్ణయము చూచిన తరువాత, శాసన సభ్యులు, మంత్రులు మొదలైన ఆంధ్ర ప్రజా ప్రతినిధులు సమావేశమై భవిష్యత్కర్తవ్యమును నిర్ణయించుట యుక్తమని భావించుచున్నాను. అంతవరకు మన విద్యార్థులు, యువకులు ఇతర దేశభక్తులు ఉద్యమమును ప్రశాంతంగా ఎట్టి దౌర్జన్యములకు అవకాశము లేకుండ సాగించుచుండుట మంచిదని కోరుచున్నాను.

ఆంధ్ర ప్రాంతమువారికి న్యాయము చేకూరని పక్షములో నేను నా ప్రజాపాణి ననుసరించి ఎవ్విధమయిన త్యాగమును చేయుటకు కూడా వెనుకాడనని ఇందుమూలముగా విజ్ఞప్తి చేయుచున్నాను.''

పోలీసు కాల్పులపై న్యాయ విచారణ

ముఖ్యమంత్రికి చీకటి పరశురామనాయుడు విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 27 : "రాష్ట్ర సమైక్యత విషయంలో అందరూ ఏకీభవిస్తున్నప్పుడు ముల్కీ నిబంధనల పర్యవసానాలు కాలపరిమితిని, ఇతర పరిమితులను విధించక తప్పదు.అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతీయతకు అతీతంగా ఉండాలి. కేంద్ర నాయకత్వం ధైర్యం వహించి సరియైన, న్యాయమైన చర్య తీసుకోవాలి'' అని శాసన సభ్యుడు శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు ముఖ్యమంత్రికి వ్రాసిన ఒకలేఖలో తెల్పారు.

"ఆంధ్ర ప్రాంతంలో ముల్కీ వ్యతిరేక ప్రదర్శనలపై పోలీసులు జరిపిన కాల్పుల వల్ల మరణాలు సంభవించినందుకు విచారం వ్యక్తం చేస్తూ మీరు చేసిన ప్రకటనచూచాను. అధికారులు బాధ్యతారాహిత్యంగా వర్తించినందువల్లనే ఈ కాల్పులు జరిగాయని నేను భావిస్తున్నాను. వేర్పాటు కోరుతూ తెలంగాణా ఆందోళన ఉధృతంగా, దౌర్జన్యపూరితంగా జరిగినప్పుడు కూడా పోలీసు కాల్పుల వల్ల ఒక్కరోజున ఇంతమంది మరణించలేదు. ఈ సంఘటనలను గూర్చి వెంటనే న్యాయ విచారణ జరిపించాలని కోరుతున్నాను. మృతుల కుటుంబాలకు తక్షణం నష్టపరిహారం అంద జేసే ఏర్పాటు చేయాలి. శాసన సభను వెంటనే సమావేశపరచాలనికూడా నేను కోరుతున్నాను'' అని కూడా ఆయన తమ లేఖలో పేర్కొన్నారు.

సామర్లకోటలో సంతాపం

కాకినాడ, నవంబరు 27 : విద్యార్థి కార్యకర్తల సమితివారి ఆధ్వర్యంలో బహిరంగ సభ సామర్లకోటలో జరిగింది. శ్రీ జె. ఎస్. కె. అచ్యుతరామయ్య అధ్యక్షత వహించారు. మృత వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ముల్కీ నిబంధనల అమలుకు వ్యతిరేకంగా పార్లమెంటు సభ్యులు రాజీనామా చేయాలన్నారు.

శ్రీయుతులు ఎస్. ఆర్. వై. రామలింగప్రసాద్, ఎన్. కొండలరావు, ఎన్. రాధ, రామకృష్ణారావు, పి. చంద్రశేఖర్, ఎం. జె. ప్రసాద్, ఎస్. నారాయణరావు, బి. వి. ఎస్. సోదరులు ప్రసంగించారు. జిల్లా పరిషత్ వారి చర్యను అభినందించారు. కాకినాడమునిసిపల్ హైకండరీ పాఠశాల ఉపాధ్యాయుల సంఘం వారు పోలీసు కాల్పులలో మరణించిన వారి పట్ల విచారం ప్రకటిస్తూ మృత వీరుల కుటుంబాలకు తమ సానుభూతిని తెలియ జేశారు.

శ్రీ పైడా వెంకటనారాయణ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మృత వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీయుతులు కారా జనార్దనరావు, కృష్ణమూర్తి, ఎస్. కొండలరావు, వై. రామచంద్రమూర్తిలు ప్రసంగించారు.

21 న తెదిన దివి తాలూకా చల్లపల్లిలో ముల్కీ నిబంధనలు రద్దుచేయాలని కోరుతూ విద్యార్థులు, విద్యార్థినులు రిలే నిరాహారదీక్ష జరుపుతున్నదృశ్యం

భీమవరంలో విద్యార్థులు, విద్యార్థినులు నిరాహారదీక్షలు చేసినప్పటి చిత్రం.

పోలీసు కాల్పులపై విచారణ: శ్రీ ఎం. ఆర్. అప్పారావు విజ్ఞప్తి

నూజివీడు, నవంబరు 27: నూజివీడు శాసనసభ్యులు శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"సమస్తం ఆంధ్ర ప్రాంతంలో జరుగుచున్న ముల్కీ వ్యతిరేక ఉద్యమం సందర్భములో ప్రజలలో బయలుదేరిన ఆశాంతిని అణచివేయుటకు రాష్ట్ర ప్రభుత్వపు పోలీసు సిబ్బందికాక ఆంధ్ర పోలీసు సిబ్బంది వచ్చి పనిచేయుచున్నది. ఇందువలన కొన్ని ఆహంభావనీయ పరిస్థితులు ఏర్పడుచున్నట్లు క్షణ క్షణము వచ్చుచున్న వార్తలు తెలుపుచున్నవి. కనుక ప్రభుత్వము వెంటనే కేంద్ర పోలీసు సిబ్బందిని వెనుకకు తరలించుట జరుగవలయును. ఆంధ్రప్రాంతములో తెనాలి, ఒంగోలు, కావలి, ఆదోని మొదలైన చోట్ల జరిగిన పోలీసు కాల్పులలో మరణించిన దేశభక్తులందరి మృతికి నా ప్రగాఢ సంతాపమును తెలియజేయుచున్నాను.వారివారి కుటుంబాలకు నా సానుభూతిని తెలుపుచున్నాను. ఈ సంఘటనలపై సరి అయిన న్యాయ విచారణ జరిపించారని విజ్ఞప్తి చేస్తున్నాను. రెండు, మూడు రోజులలో ప్రధాని ప్రకటించే నిర్ణయము చూచిన తరువాత, శాసన సభ్యులు, మంత్రులు మొదలైన ఆంధ్ర ప్రజా ప్రతినిధులు సమావేశమై భవిష్యత్కర్తవ్యమును నిర్ణయించుట యుక్తమని



జంగారెడ్డిగూడెం విద్యార్థుల బ్రహ్మాండమైన వూరేగింపు ముఖ్యమంత్రి గడ్డిబొమ్మ దహనం.

21 బంద్ సందర్భంగా నూజివీడులో ఊరేగింపు

భీమునిపట్నం బార్ అసోసియేషన్ నిరసన

భీమునిపట్నం బార్ అసోసియేషన్ వారు మంగళవారం జరిపిన ఒక అత్యవసర సమావేశంలో పోలీసులు జరిపిన కాల్పులపట్ల తీవ్ర నిరసన తెలుపుతూ వీటిపై విస్పష్టమైన న్యాయ విచారణ జరపాలని కోరారు.

కర్నూలు ఎన్. జి. వోల తీవ్ర నిరసన

కర్నూలు, నవంబరు 27: పోలీసు కాల్పులలో మరణించినవారి కుటుంబాలకు సానుభూతి తెల్పుతూ ఈ నెల 21వ తేదీన స్థానిక ఎన్. జి. ఒ. ల సంఘం ఒక సానుభూతి తీర్మానాన్ని ఆమోదించింది. సమావేశానికి పట్టణ ఎస్. జి. ఒ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ పరిమళరావు అధ్యక్షత వహించారు. జిల్లా ఎస్. జి. ఒ. ల సంఘం కార్యదర్శి శ్రీ కాశి విశ్వనాథం ప్రసంగిస్తూ హైదరాబాద్‌లో శ్రీ ఆదినారాయణ అనే ఉద్యోగిపై జరిగిన అత్యాచారాన్ని తీవ్రముగా ఖండించారు. ఇటువంటి అత్యాచారాలు సాగితే ఆంధ్రలోని తెలంగాణా ఉద్యోగులపై ప్రతీకారం తీర్చుకొనవలసి ఉంటుందని హెచ్చరించారు.

సమావేశంలో శ్రీయుతులు మాదన్న(ఎం. ఎల్. సి.) భాగరామిరెడ్డి (కర్నూలు పంచాయితీ సమితి అధ్యక్షుడు) రామమూర్తి (జనసంఘం) ఎల్లప్ప (సి. పి. ఎం.), ఎం. డి. సుబ్బారెడ్డి (జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు) ప్రసంగించారు.

రాయలసీమ మహాసభ ఉపాధ్యక్షుడు శ్రీ టి. కె. ఆర్. శర్మ విలేకరులతో మాట్లాడుతూ పోలీసు కాల్పులలో అమాయకులు ప్రాణాలు పోగొట్టుకున్నారని విచారం వెలిబుచ్చారు. అధికారంలో గల ముల్కీ సమస్య వంటి చిన్న సమస్యకు పరిష్కారం కనుగొనలేకపోవటం శోచనీయమని ఆయన అన్నారు.

పోలీసు కాల్పులపై న్యాయ విచారణ

ముఖ్యమంత్రికి చీకటి పరశురామనాయుడు విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 27 : "రాష్ట్ర సమైక్యత విషయంలో అందరూ ఏకీభవిస్తున్నప్పుడు ముల్కీ నిబంధనల పర్యవసానాలు కాలపరిమితిని, ఇతర పరిమితులను విధించక తప్పదు.అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతీయతకు అతీతంగా ఉండాలి. కేంద్ర నాయకత్వం ధైర్యం వహించి సరియైన, న్యాయమైన చర్య తీసుకోవాలి'' అని శాసన సభ్యుడు శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు ముఖ్యమంత్రికి వ్రాసిన ఒకలేఖలో తెల్పారు.

"ఆంధ్ర ప్రాంతంలో ముల్కీ వ్యతిరేక ప్రదర్శనలపై పోలీసులు జరిపిన కాల్పుల వల్ల మరణాలు సంభవించినందుకు విచారం వ్యక్తం చేస్తూ మీరు చేసిన ప్రకటనచూచాను. అధికారులు బాధ్యతారాహిత్యంగా వర్తించినందువల్లనే ఈ కాల్పులు జరిగాయని నేను భావిస్తున్నాను. వేర్పాటు కోరుతూ తెలంగాణా ఆందోళన ఉధృతంగా, దౌర్జన్యపూరితంగా జరిగినప్పుడు కూడా పోలీసు కాల్పుల వల్ల ఒక్కరోజున ఇంతమంది మరణించలేదు. ఈ సంఘటనలను గూర్చి వెంటనే న్యాయ విచారణ జరిపించాలని కోరుతున్నాను. మృతుల కుటుంబాలకు తక్షణం నష్టపరిహారం అంద జేసే ఏర్పాటు చేయాలి. శాసన సభను వెంటనే సమావేశపరచాలనికూడా నేను కోరుతున్నాను'' అని కూడా ఆయన తమ లేఖలో పేర్కొన్నారు.

సామర్లకోటలో సంతాపం

కాకినాడ, నవంబరు 27 : విద్యార్థి కార్యకర్తల సమితివారి ఆధ్వర్యంలో బహిరంగ సభ సామర్లకోటలో జరిగింది. శ్రీ జె. ఎస్. కె. అచ్యుతరామయ్య అధ్యక్షత వహించారు. మృత వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ముల్కీ నిబంధనల అమలుకు వ్యతిరేకంగా పార్లమెంటు సభ్యులు రాజీనామా చేయాలన్నారు.

శ్రీయుతులు ఎస్. ఆర్. వై. రామలింగప్రసాద్, ఎన్. కొండలరావు, ఎన్. రాధ, రామకృష్ణారావు, పి. చంద్రశేఖర్, ఎం. జె. ప్రసాద్, ఎస్. నారాయణరావు, బి. వి. ఎస్. సోదరులు ప్రసంగించారు. జిల్లా పరిషత్ వారి చర్యను అభినందించారు. కాకినాడమునిసిపల్ హైకండరీ పాఠశాల ఉపాధ్యాయుల సంఘం వారు పోలీసు కాల్పులలో మరణించిన వారి పట్ల విచారం ప్రకటిస్తూ మృత వీరుల కుటుంబాలకు తమ సానుభూతిని తెలియ జేశారు.

శ్రీ పైడా వెంకటనారాయణ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మృత వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీయుతులు కారా జనార్దనరావు, కృష్ణమూర్తి, ఎస్. కొండలరావు, వై. రామచంద్రమూర్తిలు ప్రసంగించారు.

తంతితపాల ఉద్యోగుల సంతాపం

బందరు, నవంబరు 27 : బందరు తంతితపాలా ఉద్యోగుల సంఘం సమన్వయ సంఘం సమావేశంలో పోలీసు కాల్పులను నిరసిస్తూ తీర్మానం చేశారు. శ్రీ టి. సూర్యదారాయణ అధ్యక్షత వహించారు. ఏ రూపంలోనూ ముల్కీ నిబంధనల అమలు వరచరాదన్నారు అన్ని ప్రాంతాల వారికి సమాన ప్రతిపత్తి లభించాలన్నారు,

పి. ఆర్. పి. ని సైనిక బలగాన్ని ఉపసంహరించవలసిందిగా కోరారు. మృత వీరుల కుటుంబాలకు తమ సానుభూతిని వ్యక్తపరచారు. పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరపాలన్నారు.

Tenby Pilot
సర్వీస్ & ఫ్లష్
రేంజ్ ఉపకరణములు
మంచి నాణ్యంలోను, మన్నికలోను ప్రపంచ వ్యాప్తంగా 70 సంవత్సరములకు పైబడి ఖ్యాతి వెంటిది.
టెన్‌బీ డీలర్లు మీ సేవకు ఎల్లప్పుడు సిద్ధం

ఏ విధంగాను దుర్వినియోగం కాకుండా వుండేది
తోషిబా ఆనంద్ పవర్‌కింగ్ బ్యాటరీ ఒక్కటే!

మీ కాలము, సొమ్ము పొదుపు చేయండి. ఇండియాలో మొదటిసారిగా తయారైన మల్టీపర్పస్ "పెల్ప్ హేట్ కట్టర్/రిమూవర్ టూల్"ను ఉపయోగించండి.

(పేటెంటు క్రింద వున్నది)

దువ్వెనగా మాత్రమే వాడండి, చేజేతనే వాడి చూడండి. ఖరీదు రు. 2/—
ఆంధ్రప్రదేశమునందలి పెద్ద షాపు లన్నింటిలో లభించును.

డీలర్లు:—(1) పర్‌పిన్ ఫ్యాన్సీ స్టోర్సు, ట్రూప్ బజార్, సికిందరాబాద్ (2) ది బాంబే ట్రేడింగు కంపెనీ, పార్కు రోడ్, విజయవాడ—1. (3) ప్రిన్సు ఫ్యాన్సీ స్టోర్సు, గవర్నరు పేట, విజయవాడ—2. (4) కరాచి స్టోర్సు, మెయిన్‌రోడ్, విశాఖపట్నం. (5) సిటీ ఫ్యాన్సీ స్టోర్సు, మెయిన్ రోడ్, కాకినాడ (6) పద్మా యేజన్సీస్, మెయిన్ రోడ్, గుంటూరు. (7) కే. ఇబ్రహీం స్టోర్సు, స్టేషన్ రోడ్, సంతకల్లు. (8) లక్ష్మీ ఫ్యాన్సీ స్టోర్సు, ఫోర్ట్ గేట్, రాజమండ్రి. (9) లీడర్ ఫ్యాన్సీ స్టోర్సు, చిన్నబజారు, నెల్లూరు. (10) వి.ఎం. జి. న్యూ ఫ్యాన్సీ స్టోర్సు, గాంధీ రోడ్, తిరుపతి (11) శ్రీనివాస మెడికల్, చిత్తూరు.
వ్యాపార వివరములకు :—భామనీ ఏజెన్సీస్, తులసి తోటం, బెంగుళూరు—53.

PATENT PENDING



రోజుకు నాలుగు నుండి ఆరు ఎకరాల ప్రయోగానికి ఉపయుక్తం అది ఎన్నటికీ చెడదు అంటారు.

కీటక నాశని ప్రయోగ విధానమును అభివృద్ధి కరంగా మార్చివేసింది.

నివారణ ప్రొడక్ట్స్
చేతితో నడపబడే స్ప్రేయర్‌మరియు డస్టర్

ఎక్కువ పని చౌక ధర
అన్నిటికంటె అత్యుత్తమం
దృఢత్వంలో అత్యుత్తమం

నిర్మించువారు:
టాపిజి ఎంటర్ ప్రైసెస్
ఎ-1, హంట్ సొసైటీ ఇండస్ట్రియల్ ఎస్టేట్, మరోల్ నాకా, అంధేరీ-కుర్లా రోడ్, బొంబాయి-400 059

—: లభించు స్థలములు :—
1. మెస్సర్స్ అరిపిరాల వెంకట నరసింహారావు, నట్వర్-బజార్, గుంటూరు.
2. మెస్సర్స్ నాళం అల్వారు సన్స్ & కో, కెనాల్ రోడ్, విజయవాడ.
3. మెస్సర్స్ రామాస్ట్రేయర్స్, భద్రాచలం, చెర్ల, వెంకటాపురం.
జిల్లావారి డిస్ట్రిబ్యూటర్ షిప్‌కు వ్రాయకోరు చున్నారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ. తిరుపతి
టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు అనుభవవరులైన కంట్రాక్టర్లనుండి టెండర్లు కోరబడుతున్నవి. టెండర్లు ఆదే దినము సా. 3—05 గంటలకు తెరవబడును.

వరుస నెంబరు	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	టెండరు షెడ్యూల్ ఖరీదు (తిరుగురాదు)	ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము	పని పూర్తికి కాలపరిమితి
		రు.	రు.	రు.	
1.	అనంతపూరు పి. జి. సెంటరువద్ద అదనంగా నుయ్యి యేర్పాటు చేయుట.	12,000	8	300	రెండు నెలలు
2.	అనంతపూరు పి. జి. సెంటరు వద్ద ప్రస్తుతపు వోవర్ హెడ్ ట్యాంకులకు నీరు పంపు చేయుటకు జి. ఐ. పైపు లైనులు ఏర్పాటు చేయుట	73,000	15	1825	"
3.	అనంతపూరు పి. జి. సెంటరువద్ద గల నుయ్యికి

ముల్కీ నిబంధనలను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలు, నిరాహారదీక్షలు

బొబ్బిలిలో

బొబ్బిలి, నవంబరు 27: బొబ్బిలిలో యీనెల 21 వ తేదీన పుద్యోగులు, విద్యార్థుల ఆధ్వర్యంలో పూర్తి బంద్ జరిగింది. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, దుకాణాలు, మూసివేశారు. న్యాయవాదులు కోర్టులకు వెళ్ళలేదు.

ముల్కీ నిబంధనల వ్యతిరేక నినాదాలతో సాయంత్రం పెద్ద వూరేగింపు జరిగింది. ఆ తరువాత జరిగిన సభకు పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ సి.హెచ్. వెంకటరావు అధ్యక్షత వహించారు.

శాసనసభ్యుడు శ్రీ పి. వి. కృష్ణారావు, శ్రీయుతులు పి. ఎస్. ఎస్. రావు, ఎస్. ఎ. శాస్త్రి, ఎ. గంగయ్య, ఎ.చంద్రమౌళి, ఎస్. ఎస్. శాస్త్రి, పి. ఎస్. పాత్రోలు ప్రసంగించారు.

కళాశాల, హైస్కూలు విద్యార్థులు ఈనెల 16 వ తేదీన బహిరంగ సభ జరిపారు. విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ జి. వి. రమణ నాయకత్వాన జరిగిన ఈ సభకు మునిసిపల్ చైర్మన్ శ్రీ వెంకటరావు అధ్యక్షత వహించారు.

ఆందోళన అవ్యవస్థలను గురించి విజయనగరం ఎస్. జి. ఒ. ల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ ఎ. ప్రకాశరావు, శాసన సభ్యుడు శ్రీ కృష్ణారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ గంగయ్య, రాజా కళాశాల ప్రిన్సిపల్ శ్రీ మల్లిబాబు, ఎస్. జి. ఒ.ల ప్రతినిధి శ్రీ చంద్రమౌళి, అధ్యాపకుల ప్రతినిధి శ్రీ ఎస్. ఎ. శాస్త్రి, పాత్రోలు వివరించారు.

17 వ తేదీన అయిదు వేల మంది ప్రజలు పెద్ద వూరేగింపు జరిపి ముఖ్యమంత్రి గడ్డి బొమ్మను తగులబెట్టారు.

అనపర్తిలో

అనపర్తి, నవంబరు 27 : యువకులు విద్యార్థులు వర్తకులు కలసి భృంగ పిలుపు నందుకుని మొన్న 20వ తేదీన ఇక్కడ పంపూర్ణ హర్తాల్ జరిగినది. సినిమా థియేటరు, హోటళ్ళు, పెట్రోలు బంకులు, హోటళ్ళు సహా అన్నివర్తక వాణిజ్య సంస్థలు మూసివేశారు. రోడ్డు రవాణా సికర్యాలు బంద్ అయినవాయి. ఆంధ్రా బ్యాంకు, పోస్టాఫీసు, స్టేట్ బ్యాంకు ఐ. ఎల్. టి. డి. కంపెనీ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మూతబడ్డాయి. దాదాపు 10 వేలమందితో, ముఖ్యమంత్రి గడ్డిబొమ్మను వూరేగిస్తూ, భారీ సంఖ్యాబలంతో చేదోకంగా దహన పంపిణీలు చేశారు. ఉదయం రైల్వేస్టేషన్ ఆక్రమించుకుని అన్ని రైళ్లను ఆపివేశారు.

పాలకొల్లు

పాలకొల్లు, నవంబరు 27: కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులు ముల్కీ నిబంధనల రద్దు చేయాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు సాగిస్తున్నారు. నిరవధిక సమ్మె సాగుతున్నది. పట్టణంలో ఒక రోజు హర్తాల్ కూడా జరిగింది. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు కూడా మూసి వేశారు. సైకిళ్ళు తప్పితే నహో ఎలాంటి వాహనాలు తిరుగలేదు. నాడు సినిమాలు మూడు ఆటలు ప్రదర్శించలేదు.

కంభం

కంభం, నవంబరు 27: కంభం పట్టణ ఉన్నత పాఠశాల విద్యార్థులు ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా నిరవధిక సమ్మె సాగిస్తున్నారు. వూరేగింపులు జరుపుతున్నారు. ముఖ్యమంత్రి గడ్డి బొమ్మను దహనం చేశారు. బహిరంగ సభలు జరుపుతున్నారు.

చిత్తూరు

చిత్తూరు, నవంబరు 27 : ముల్కీ నిబంధనల అమలుకు వ్యతిరేకంగా ఎస్. జి. ఒ. లు విద్యార్థులు యిచ్చిన పిలుపు మనపరించి చిత్తూరు పట్టణంలో 21వ వూర్తి హర్తాల్ జరిగింది. దుకాణాలు, వాణిజ్య సంస్థలు అన్నీ మూసివేశారు. బస్సులు లారీలు తిరుగడం లేదు. న్యాయవాదులు కోర్టులకు హాజరు కాలేదు. చిన్న బ్యాంకులు కూడా మూసి వేశారు. (స్వ.వి.)

కాకినాడలో

కాకినాడ, నవంబరు 27: సమైక్య రాష్ట్రములో ఆంధ్రులకు సామరస్య పూర్వకమైన పరిష్కారం లభించగలదన్న ఆశాభావం లేకుండా పోయిందని విద్యార్థి ప్రతినిధివర్గములో ఢిల్లీ వెళ్ళి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని రాష్ట్రపతిని కలుసుకువచ్చిన వైద్య కళాశాల విద్యార్థి శంకర్‌రాజమోహన్ పేర్కొన్నారు.

చరిత్రాత్మకమైన గాథ ఉన్న కారణంగా ముల్కీ నిబంధనలు రద్దుపరచడం సాధ్యం కాదన్న అభిప్రాయములో ప్రధాని ఉన్నదన్నారు. ఆంధ్ర ప్రాంతం విద్యార్థి వాయకులు తెలంగాణా ప్రాంతం విద్యార్థి వాయకులతో జరిపిన చర్చలు ఫలప్రదం కాలేదని కూడా శంకర్‌రాజు వివరించారు. సాచివేత వైఖరి మరింత ఆందోళనకు దారితీయవచ్చు.

చీరాలలో

చీరాల విద్యార్థులు కె. శ్రీరామమూర్తి, వి. హరినాథబాబు, జి. హిరేంద్రనాథ్, ఎం. శంకరయ్య, కె. వి. సుబ్బారావు అనే కొండయ్య నేటి ఉదయం నిరాహారదీక్ష ప్రారంభించారు.

స్వర్ణ గ్రామస్థులు బహిరంగ సభ జరిపి ముఖ్యమంత్రి దిష్టి బొమ్మ తగులపెట్టారు.

విద్యుత్‌కోతనుంచి రైస్‌మిల్లుల విముక్తికోసం విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 27: శాసన మండలి సభ్యుడు శ్రీ కె. రోశయ్య, గుంటూరు జిల్లా రైస్ మిల్లర్ల సంఘ కార్యదర్శి శ్రీ కె. రాజేంద్రప్రసాద్ నిన్న పౌర సరఫరా శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడును కలిసికొని, విద్యుత్ కోత నుంచి రైస్ మిల్లులను మినహాయించాలని కోరుతూ విజ్ఞప్తి పత్రం సమర్పించారు. ఈ విషయాన్ని గురించి విద్యుచ్ఛక్తి బోర్డుతో చర్చించగలనని మంత్రి హామీ ఇచ్చారు.

అనంతపురంలో

అనంతపురం, నవంబరు 27: అనంతపురంలో 21 వ బంద్ విజయవంతంగా జరిగింది. ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టులు, ఖజానా కార్యాలయాలు ఏవీ పనిచేయలేదు. పట్టణం నిర్మానుష్యంగా ఉంది. వీధులు బోసి పోతున్నాయి. వాహనాల రాకపోకలు లేవు. సికిందరాబాద్– బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌ను ద్రోణాచలం వద్ద నిలుపుదల చేశారు.

ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా శ్రీ వి. రమణయ్యశ్రేష్ఠి 9 రోజులుగా నిరాహార దీక్ష సాగిస్తున్నారు. నేడు తాలూకా కార్యాలయం ముందు ఆయన నిరాహార దీక్ష పట్ల సానుభూతిగా పెక్కుమంది నిరాహార దీక్షలు జరిపారు.

నెల రోజులుగా విద్యార్థులు అంతా సమ్మె చేస్తున్నారు.

గుడివాడ

21వ గుడివాడపట్టణంలో ప్రశాంతవాతావరణంలో బంద్ జయప్రదంగా జరిగింది.

సినిమాలు, హోటళ్ళు, పెట్రోలు బంకులు, మందులషాపులు, కిరాణా వర్తకులు, రిక్షాలు అన్ని నిలిపివేశారు.

రాత్రివచ్చిన నర్సాపురం ప్యాసింజరు, తెల్లవారి వచ్చిన విజయవాడ—బందరు, బందరు—విజయవాడ రెండు ప్యాసింజరు బండ్లు ఇక్కడే ఆపివేశారు.

విద్యార్థులు 500 సైకిళ్లపై పెద్ద వూరేగింపు జరిపిరి. ఈ వూరేగింపుకు ఎమ్. ఎల్. ఎ. కృష్ణాజి సత్యనారాయణ కూడా స్వయంగా సైకిలు త్రొక్కుతూ వూరేగింపుతో సాగారు. ఎన్. జి. ఒ. లు సమ్మెకు బహిరంగ ప్రదం చేశారు. ఎన్. జి. ఒ. ల కార్యదర్శి శ్రీ జి. శర్మ ఆంధ్రులకు ఏ రకమైన అన్యాయం జరిగినా సహించమన్నారు. (స్వ.వి.)

ముదునూరులో

ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా ఈ నెల 14వ తేదీన ముదునూరులో (కృష్ణా జిల్లా) బంద్ జరిగింది. సాయంత్రం విద్యార్థులు వూరేగింపు జరిపి ముఖ్యమంత్రి గడ్డిబొమ్మ తగులబెట్టారు. ఆ తర్వాత జరిగిన సభలో ముల్కీని రద్దు చేయాలని, లేదా ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు చేయాలని కోరుతూ విద్యార్థులు తీర్మానం చేశారు.

అవనిగడ్డలో

ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా అవనిగడ్డలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు గత నెల 28 నుండి నిరవధిక సమ్మె చేయుచున్నారు. ఈ నెల 14 నుండి రిలేనిరాహారదీక్షలు సాగిస్తున్నారు. 15వతేదీన బహిరంగసభ జరిపారు. సభకు ముందు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి గడ్డిబొమ్మను దగ్ధంచేశారు. ముల్కీ నిబంధనలను రద్దు చేయాలని తదనంతరం తీర్మానించారు.

తూర్పుగోదావరి జిల్లా టీచర్ల ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ తూర్పు గోదావరి జిల్లా శాఖ కార్యవర్గం ఈ నెల 12వ తేదీన శ్రీ పి. బి. ముత్యాలరావు గారి అధ్యక్షతన సమావేశమై 1956 లో జరిగిన పెద్దమనుషుల ఒప్పందం పరిధిలో 2:1 జనాభా నిష్పత్తిపై ఒప్పందం ద్వారా మాత్రమే ఆంధ్రప్రదేశ్ సమగ్ర కాపాడబడాలని, రెండు ప్రాంతాలలో రెచ్చగొట్టే విధానాలు, ప్రత్యేక నినాదాలు విరమించబడాలని కోరుతూ తీర్మానించింది.

ఉదార పింఛన్ పథకం 1969 మార్చి 19 నుంచి అమలు పర్చాలని, అన్ని గ్రేడుల ఉపాధ్యాయులకు వెంటనే సెలక్షన్ గ్రేడ్ అమలు జరపాలని, సమితులలో కామన్ గుడ్‌ఫండ్ పేరిట చేయు అక్రమ వసూళ్ళు నిలిపాలని కూడా సంఘం తీర్మానించింది.

పెద్దాపురంలో రిలే నిరాహారదీక్షలు

పెద్దాపురం, నవంబరు 27 : స్థానిక మహారాణి కళాశాల, లూథరన్ హైస్కూలు, శ్రీ ముప్పన వీరరాజు హైస్కూలుకు చెందిన విద్యార్థులు రిలే నిరాహార దీక్ష కొనసాగించారు. శ్రీయుతులు జల్లూరు దేవకృపానందరావు తలాబత్తుల సాయిబాబా, వడ్డి సత్యనారాయణమూర్తి, కర్రా వీరభద్రరావు, తోట సుబ్బారావు రిలే నిరాహార దీక్షలు జరుపుతున్నారు.

కాట్రావులపల్లిలో

కాట్రావులపల్లిలో యీ నెల 21వ తేదీన పూర్తి హర్తాల్ జరిగింది. విద్యార్థులు యీ హర్తాల్‌ను నిర్వహించారు. వీధులలో పెద్ద వూరేగింపు జరిగింది. సర్పంచ్ శ్రీ బలదంగి వీరభద్ర చిన ప్రసాదరావు అధ్యక్షతన సాయంత్రం సభ జరిగింది. సభలో శ్రీయుతులు దేవగుప్తపు కుటుంబరాజు, శిష్ట్లా బాలకోటేశ్వరరావు, నామాల సూర్యనారాయణ, కేతినడివల్లభరావు, కొంగర సత్తిబాబు, జత్తు అదినారాయణ, సుదర్శనం రామావతారం ప్రసంగిస్తూ ముల్కీ నిబంధనలపై వెంటనే నిర్ణయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. (స్వ.వి)

తాడేపల్లిగూడెంలో ఊరేగింపు

తాడేపల్లిగూడెం, నవంబరు 27 : విద్యార్థులు శనివారం బ్యాంకులు కార్యాలయాలు మూయించారు. కోర్టులలో కేసులు వాయిదా వేశారు. అన్నిపార్టీలవారు కలసి పెద్ద వూరేగింపు జరిపారు. సి. ఆర్. సి.ని ఉపసంహరించుకోవాలని, ముల్కీ నిబంధనల రద్దు సరచాలని లేదా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రపతి పాలన విధించాలన్నారు. విద్యార్థులు, విద్యార్థినులు నిరాహారదీక్షలు కొనసాగిస్తున్నారు.

పెంటపాడు, పెనుగొండ, అప్పన్నపేట, ఉండి, టూరు, అత్తిలి, పాలకొల్లు, కేశవరం, గణపవరం దూబచర్ల గ్రామాలలో సమ్మె చేస్తున్న విద్యార్థులు ముఖ్యమంత్రి గడ్డి బొమ్మలను దహనం చేశారు.

బస్సులు, రైళ్ళు రాకపోకలులేవు. తపాలా లేదు. ధాన్యం ఎగుమతి లేక పోవడం వల్ల ధాన్యం ధర పుంజుకుంటోంది.

—:o:—

గుంటూరులో మామూలు పరిస్థితి

గుంటూరు, నవంబరు 27: ముల్కీ నిబంధనల వ్యతిరేకోద్యమం సందర్భంగా ఉద్రిక్తతకు గురయిన పట్టణంలో నేడు మామూలు ప్రశాంత వాతావరణం ఏర్పడింది. బస్సులు రాకపోకలు సాగుతున్నాయి. ఎస్. జి. ఒ. లు కార్యాలయాలకు హాజరవుతున్నారు. న్యాయవాదులు కోర్టులకు హాజరవుతున్నారు. బ్యాంకులు పనిచేస్తున్నారు.

రిలే నిరాహార దీక్షలు మాత్రం సాగుతున్నాయి. డిసెంబరు 5వ తేదీ వరకు 144వ సెక్షన్ అమలులో ఉంటుంది.

రాడు తెలియకుండా పోయిన ఎనిమిది మంది బాలురు చిన్నగంజాం తీరం స్టేషనుగా చేరినట్లు జిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారతరెడ్డి చెప్పారు.

హనుమాన్ జంక్షన్

జిల్లా యువజన కాంగ్రెస్ ప్రముఖులను అరెస్ట్ చేసినందుకు హనుమాన్ జంక్షన్ యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎ. వి. కె. సుబ్బారావు, కార్యదర్శి శ్రీ ఎ. డి. ఎల్. శ్యామప్రసాద్ నిరసన తెలుపుతూ వారిని విడుదల చేయాలని కోరారు. పోలీసుల కాల్పులకు కూడా వీరు నిరసన తెలిపి, మృత వీరుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.

బంగ్లా అధ్యక్షుడికి ఢిల్లీలో మనస్వాగతం

న్యూఢిల్లీ, నవంబరు 27: బంగ్లాదేశ్ అధ్యక్షుడు న్యాయమూర్తి అబుసయీద్ చౌధురి నేడు ప్రత్యేక విమానంలో ఇచ్చటకు వచ్చారు. ఆయన భారతదేశంలో 10 రోజులపాటు పర్యటిస్తారు.

విమానాశ్రయంలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ఉపరాష్ట్రపతి శ్రీ పారక్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రభృతులు బంగ్లా అధ్యక్షునికి స్వాగతమిచ్చారు.

బంగ్లా అధ్యక్షుని గౌరవార్థం ఇరవై ఒక సార్లు ఫిరంగులు కాల్చారు. జనవరిలో శ్రీ చౌధురి బంగ్లా అధ్యక్ష పదవిని స్వీకరించాక ఆయన విదేశీ పర్యటన జరపటం ఇదే ప్రథమం.

తణుకు స్టేషన్‌లో కేబిన్ దగ్ధంవల్ల రు. 11 వేలు నష్టం

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 27: ముల్కీ వ్యతిరేక ఆందోళనలో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో తణుకు రైల్వే స్టేషన్‌కు హెచ్చు నష్టం సంభవించింది. అక్కడి కేబిన్‌ను ఈ నెల 22వ తేదీన ఆందోళనకారులు పూర్తిగా తగులబెట్టారు. ఈ కాబిన్‌లో గల అధునాతన పరికరాలన్నీ తగులబడిపోయాయి. ఈ పరికరాల విలువ రు. 11 వేలు.

తణుకు స్టేషనును కూడా ధ్వంసం చేయడానికి ప్రయత్నాలు జరిగాయి కాని వాటిని అధికారులు చాకచక్యంతో నిలుపు చేసిన విషయం నిన్న వెల్లడయింది.

విజయవాడ డివిజనల్ రైల్వే సూపరింటెండెంట్ శ్రీ టి.వి. శ్రీనివాస్ నిన్న మధ్యాహ్నం విజయవాడ— భీమవరం, భీమవరం— నిడదవోలు, నిడదవోలు— విజయవాడ సెక్షన్లను ప్రత్యేక రైలులో వెళ్ళి తనిఖీ చేశారు. ఆయన వెంట డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. సేతీ, డివిజనల్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ శ్రీ సన్యాసిరావు, సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. బి. చిరంజీవిరావు, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వై. వి. సత్యనారాయణ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. వి. సామ్యూల్, సంక్షేమాధికారి శ్రీ ఎ. కామేశ్వరరావు, శ్రీ పి. వి. బాలకృష్ణన్ వెళ్లారు.

త్రోవలోని ప్రతి స్టేషన్‌లోను రైలును ఆపి, ఆయా స్టేషన్‌లలో జరిగిన అల్లర్లు, నష్టం గురించి శ్రీ శ్రీనివాస్ విచారించారు.

రైళ్ళు రావన్న నమ్మకంతో రైలుబట్టాలపై చాకళ్ళు బట్టలు ఆరవేసికొన్నారు.

పయాణీకుల అవస్థ

రైళ్ళు లేకపోవడంవల్ల తప్పనిసరిగా ప్రయాణాలు చేయవలసినవారు ఎంతో ఇబ్బందికి గురయ్యారు. వరి కోతల కాలం కావడం వల్ల తెలంగాణా ప్రాంతం నుంచి కూలీలువచ్చారు కాని వర్షాలవల్ల వారు పనులు లేక వెనుకకు తిరిగి వెళ్లిపోవలసి వచ్చింది. దోనపాడు నుంచి సుమారు 25 మంది కాలినడకను రైలుమార్గములో విజయవాడకు నడచి వెడుతున్నారు. వీరిలో స్త్రీలు, పిల్లలు కూడా ఉన్నారు.

గుడివాడలో దాదాపు 400 మంది కూలీలు చిక్కుపడిపోయారు. వారు మూడు రోజులు పనిచేశాక, వర్షాలు వచ్చాయి. అవి తగ్గుతాయికదా అని నాలుగు రోజులు వేచి చూశారు. కాని తగ్గక పోవడంతో యజమానులు వారిని వెళ్లిపొమ్మనడం, వారు గుడివాడలో ఆగిపోవడం జరిగింది. గుడివాడలో వారు నిన్నటికి మూడు రోజులనుంచి ఉన్నారు. తిండికి, ప్రయాణానికి డబ్బులు లేక అవస్థపడుతున్నారు.

22వ తేదీ రాత్రి తణుకు కేబిన్‌ను తగులబెట్టారు. ఆ మరునాడు పగలు సుమారు మూడు వందలమంది 56 పెట్రోలు డబ్బాలతో స్టేషన్‌లో చొరబడినట్లు స్టేషన్ అధికారులు చెప్పారు. పార్శిల్ ఆఫీసును తగులపెట్టబోగా, అసిస్టెంట్ స్టేషన్‌మాస్టరు శ్రీ జనార్దనరావు వారికి సర్దిచెప్పి, ఆ ప్రమాదాన్ని నివారించారు. కాని అంతలో మరికొంతమంది అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్ ఆఫీసులో ప్రవేశించి, నేలపై పెట్రోలు పోసి నిప్పంటించారు. కాని రికార్డులు ఏమీ పాడుకాలేదు. స్టేషనులో చాకచక్యంగా వ్యవహరించినందుకు శ్రీ జనార్దనరావును డివిజనల్ సూపరింటెండెంట్ అభినందించారు.

నిడదవోలులో విద్యార్థుల ఆతిథ్యం

నిడదవోలు స్టేషనులో 20వ పెద్ద అల్లరి జరగనలసిందే కాని అయ్యప్ప క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రాజు, మునిసిపల్ మాజీ చైర్మన్ ప్రభృతులు ఆందోళనకారులను నిర్బంధాటు చేసినట్లు స్టేషన్ అధికారులు చెప్పారు. 21వ తేదీన మద్రాసు—హావురా మెయిల్‌ను నిడదవోలులో 10 గంటల పాటు నిలిపివేసినప్పుడు, రైలులోని పిల్లలకు పాలను విద్యార్థులు సరఫరా చేశారు. ప్రయాణీకుల పట్ల విద్యార్థులు, గ్రామస్థులు ఎంతో మర్యాదతోను, సానుభూతితోను వ్యవహరించారని సౌకర్యాలు కలుగజేశారు.

ఆందోళన సమయంలో ఉద్యోగులు బహు మర్యాదతో ఉన్నందుకు వారిని శ్రీ శ్రీనివాస్ అభినందించారు.

తమిళనాడులో విద్యార్థుల ఆందోళన: బస్సు దగ్ధం

మధురై, నవంబరు 27 : నవంబరు 19వ తేదీనవిలయంకొట్టాయ్‌లో ఒక ప్రొఫెసర్‌పై పోలీసులు జరిపిన అత్యాచారానికి నిరసన తెలుపుతూ 1000 మంది విద్యార్థులు నేడు యిచ్చటకు 40 కిలోమీటర్ల దూరంలోగల ఉసిలంపట్టిలో ప్రయివేటు బస్సును తగులబెట్టారు. బస్సు పూర్తిగా ధ్వంసమైంది.

ఇచ్చటకు అందిన వార్తల ప్రకారం ఉసిలంపట్టిలోని రెండు పాఠశాలల విద్యార్థులు బస్సును ఆపి, ప్రయాణికులందరినీ దింపి, కొంతదూరం తీసుకువెళ్ళి తగులబెట్టినట్లు తెలుస్తున్నది.

సినిమా ప్రకటనలు తప్పక చూడండి

నేడే చూడండి! శ్రీలక్ష్మి ప్రొడక్షన్స్ పాపం పసివాడు (ఈస్ట్‌మన్ కలర్) లక్ష్మీ ఫిలింస్

శ్రీ మహేశ్వరీ మూవీస్ మాయింటి పెలుగు దర్శకత్వం: విజయ నిర్మాత: పైడిమర్రి పూర్ణా ఫిల్మ్స్

కుటుంబసమేతంగా పండుగలు చూడతగిన చిత్రం!! బడిపంతులు నిర్మాత: మీడేపల్లి రాజు దర్శకత్వం: మీడేపల్లి చంద్రశేఖర్‌రెడ్డి పూర్ణా ఫిల్మ్స్

19 వ రోజు కృష్ణ సమర్పించు జయప్రద నిర్మించు పండంటి కాపురం నిర్మాత: జి. హనుమంతరావు దర్శకత్వం: కె. విశ్వనాథ్ సంగీతం: చక్రవర్తి పూర్ణా ఫిల్మ్స్

క్రిస్మస్ మరియు సంక్రాంతి పండుగలకు గొప్ప అవకాశం
విజయవాడ పురజనుల కోరికపై
29-11-72 నుండి 14-1-73 వరకు
* చీరెలు, * షర్టింగులు,
* సూటింగులు మరియు
* డ్రెస్ మెటీరియల్స్ మీద
SAVE 25 AND MORE
రామమోహనాలె బ్రదర్సు (మేడపైన)
బందరు రోడ్, విజయవాడ-2.
మెయిన్ బజార్, ఏలూరు.

ధన్‌రూప్స్. బొంబాయి, సికింద్రాబాద్ — SUVARNA

మైకో జత బ్యాటరీ మరియు స్పార్క్‌ప్లగ్ మీ ఇంజను వెంటనే తిరగడానికి సహకరిస్తుంది



MICO
LICENCE BOSCH
అనుమతింపబడిన అమ్మకపుదారు:
శ్రీ అరుణా ఆటోమోబాయిల్స్
రామదాస్ స్ట్రీటు, కాకినాడ-1.
MICO/7196

దేశసేవ యందు ఉమ్మడి లక్ష్యంతో ముందుకు సాగుచున్నాము...
ఎగుమతులను అభివృద్ధి పరుచుట ద్వారా



ఎగుమతి వ్యాపారాభివృద్ధికై గత నాలుగు దశాబ్దాలుగా మేము తీవ్రమైన కృషిని కొనసాగించాం.
మాతో పరస్పరమైన ఇండియన్ లీఫ్ టొబాకో డవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్, 1933లో పొగాకు ఎగుమతి చేయడం మొదలు పెట్టినది. ఈ మార్గములో మా ప్రయాసలు సహకరించాయి. శుద్ధి చేసిన ఆకు పొగాకు ఒక పారంపర్యమైన ఎగుమతి సరుకుగా చేయుటలో సాలీనా మా ఆదాయము సరాసరిగా 10 కోట్లయినది.
సిగరెట్ల ఎగుమతి— అపారంపర్యమైన సరుకుగా 1947లో ప్రారంభమై ఈ నాడు వివిధ రకములైన బ్రాండ్స్ విదేశ వాణిజ్యంలో ఆధారాన్ని పొందినవి. దాని వల్ల మనదేశంలో తయారైన సిగరెట్లు విదేశములలో నాణ్యమైనవిగా నిర్ధారణమైనవి.
మిగత అసాంప్రదాయమైన సరుకుల విషయంలో సంవత్సరం క్రితమే ఎగుమతికార్యక్రమములు పెంపొందించుటకు ప్రారంభించాం. 1971-72లో ఈ రకపు ఎగుమతులు సిగరెట్లతో సహా రూ. 2.33 కోట్ల మొత్తమును అందుకున్నాము.
నిజంగా మా ప్రయాసలన్నీ సఫలమైనవి. అవి దేశసౌభాగ్యమునకు ఎంత చిన్నరీతిగా నైనా సహాయ పడినచో మేము మా కర్తవ్యమును నిర్వహించిన వారమగుదుము.

ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్
—పురోభివృద్ధినన్వేషించుటలో
ITC
RC/PR-24 TEL

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.